## ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి

### ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:**

ఎస్జీటీలకు ఎమ్మెల్సి ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య అన్నారు. బుధవారం ఆయన చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ రావాల్సిన డీఏ ఇవ్వకుండా, గత రెండు సంవత్సరాలుగా ఐదు బిల్లులను చెల్లించకుండా ప్రభుత్వం ఉపాధ్యాయులను ఇబ్బందికి గురిచేస్తుందన్నారు. మెడికల్ బిల్లులను నిలిపివేయడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదన చెందుతున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శివప్రసాద్, జిల్లా మండల అధ్యక్షులు శ్రీనివాస చారి, నాయకులు సత్యనారాయణ, జిల్లా మండల నాయకులు రాజేశ్వర్, రవి, నాగరాజు, సుజనా పాల్గొన్నారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## మను ధర్మ శాస్త్రం అమలుకు బిజెపి కుట్ర

### -భీమ్ ఆర్మీ జాతీయ అధ్యక్షుడు వినయ్ రతన్

**జహీరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం(ఎన్‌డిఎ) అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి మనుధర్మ శాస్త్రాన్ని అమలుచేసేందుకు ప్రయత్నిస్తోందని బీమ్ ఆర్మీ జాతీయ అధ్యక్షులు వినయ్‌రతన్‌సింగ్ అన్నారు. సోమవారం సాయంత్రం పస్తాపూర్ బైపాస్ సమీపంలో ఏర్పాటుచేసిన బీమ్ ఆర్మీ జిల్లా కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హుగ్గెల్లి చౌరస్తా నుంచి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలపై యదేచ్ఛగా దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్, ప్రధాన కార్యదర్శి చలపతిరావు, చీఫ్ సెక్రటరీ పప్పుల లక్ష్మీ నారాయణ, జిల్లా అధ్యక్షులు బలరాం కామ్లే, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు తీగల శివకుమార్, పోతర పల్లి శేఖర్, గోపి, వెంకన్న, నియోజకవర్గ నాయకులు అబ్దుల్ అఖిల్, ఈశ్వర్‌రెడ్డి, జుబేర్, నాగేష్, నారాయణఖేడ్ నియోజకవర్గ నాయకులు తుకారాం, రాజు,సాబేర్, ఆసీఫ్, సైలాని పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు

## బిఎల్‌వోలు ఓటరు జాబితాల్లో మార్పులు, చేర్పులపై ఓటర్లకు వివరించాలి

### -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్24 ప్రభాతవార్త:** నియోజకవర్గాల్లో బీఎల్‌వోలు ప్రతి ఇంటిని సందర్శించి ఓటరు జాబితాకు మార్పులు, చేర్పుల గురించి ఓటర్లకు వివరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్), ఈఆర్‌వో నెట్ 2.0 పై చీఫ్ ఎలక్టోరల్ అధికారి పి. సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో మెదక్‌జిల్లా సమీకృత కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికలఅధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులతో సమావేశమై ఓటరు నమోదు, సవరణ ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గాల్లో బీఎల్‌వోలు ప్రతి ఇంటిని సందర్శించి ఓటరు జాబితాకు మార్పులు, చేర్పుల గురించి ఓటర్లకు వివరించాలన్నారు. మృతి చెందిన ఓటర్లను తొలగించడం, ఫొటో గుర్తింపు కార్డుకు సంబంధించి సరిగ్గాలేని ఫొటోలను సేకరించాలన్నారు. ఇంటి నెంబర్, ఇతర సరవణ కోసం ఫారం-8 ద్వారా ఓటర్ల నుంచి తీసుకోవాలన్నారు. అదేవిధంగా 1-1-2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతతి ఒక్కరి ఓటరు నమోదుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు, యువకులు, మహిళా సంఘాలు, ఎన్జీవోలు పూర్తిస్థాయిలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎన్నికల సూపరింటిండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

### ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి

## సమస్యలు పరిష్కరించాలి

### సిపి అనురాధ



చిన్నకోడూరు పోలీసు స్టేషన్‌లో మొక్క నాటిన సిపి అనురాధ

**చిన్నకోడూరు/నంగునూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్య లను పరిష్కరించాలని సిద్ధిపేట సీపీ డా॥అనురాధ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం చిన్నకోడూరులోని పోలీసుస్టేషన్‌ను, నంగునూర్ మండలం రాజగోపాల్‌పేట పోలీసుస్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డయల్ 100కు ఫోన్ రాగానే వెంటనే స్పందించాలన్నారు. ఏ సంఘటన జరిగినా ఎస్ఐ సందర్శించాలన్నారు.విపిఓ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, నిబంధనలపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. లోక్ అదాలత్‌లో సాధ్యమైనంత ఎక్కువ కేసులను పరిష్కరించేలా చూడాలన్నారు. గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలపై నిఘా మరింత పటిష్టం చేయాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. ఆయా పోలీసు స్టేషన్లలో మొక్కలు నాటి టీ గార్డులు ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాలలో ఏసీపీ మధు, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, ఎస్‌బిఐ సీఐ కిరణ్, శ్రీధర్‌గౌడ్, చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, రాజగోపాల్‌పేట ఎస్ఐ అసిఫ్ ఉన్నారు.

### ఉపాధి హామీ రికార్డులను

## సక్రమంగా నమోదు చేయాలి

### -కేంద్ర ఆడిటర్ జనరల్ మాలకొండయ్య

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకంలో రికార్డులను సక్రమంగా నమోదు చేయాలని ఉపాధి హామీ కేంద్ర ఆడిటింగ్ జనరల్ మాలకొండయ్య అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల నిర్వహణ, ఏడు రిజిష్టర్స్ నిర్వహణ, ఈజీఎస్ క్యాష్ బుక్ నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్లు శ్రీనివాస్, వంశీకృష్ణ, ముజీద్, మన్సార్ అలీ, ఎంపీడీవో రఫీక్ ఉన్నీసా, ఎంపీవో విఠల్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీవో నవాజుద్దీన్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కేంద్ర ఆడిటింగ్ జనరల్ మాలకొండయ్య

# క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

### రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త**

క్రీడాకారులను ప్రోత్సహిస్తామని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మినీ స్టేడియాన్ని సందర్శించిన ఆయన హుస్నాబాద్ క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక పిఈటిల నుండి సలహాలు తీసుకున్నారు. అనంతరం స్టేడియంలో కబడీ కోర్టును ప్రారంభించి క్రీడాకారులతో స్వచ్ఛత హి సేవా ప్రతిజ్ఞ నిర్వహించి క్రీడాకారులతో ఆటలు ఆడి వారిలో ఉత్సాహం నింపారు.స్వచ్ఛత హి సేవా కార్యక్రమం అక్టోబరు 2వ తేదీవరకు జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గోవాలని పిలుపునిచ్చారు. హుస్నాబాద్ మినీ స్టేడియాన్ని క్రీడాకారులు, విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలల విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చూపిస్తే మంచి పారితోషికం అందిస్తామని చెప్పారు. విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లోనూ పాల్గోవాని సూచించారు. వచ్చే పదవ తరగతి పరీక్షల్లో హుస్నాబాద్‌కు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావాలన్నారు. వర్షాలకు డిగ్రీ కళాశాల భవనం ముంపుకు గురవుతుందని, తీసుకోవాల్సిన చర్యలను అధికారులతో చర్చించారు. అనంతరం బాలికల గిరిజన హాస్టల్‌ను సందర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**ఎల్లమ్మ చెరవును సందర్శించిన మంత్రి...**

పట్టణంలోని ఎల్లమ్మ చెరువును మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. గణేష్ నిమజ్జనం తర్వాత చెరువులోఉన్న వ్యర్థాలను తొలగించాలని అధికారులను ఆదేశి ంచారు. నిమజ్జనంతోనే కార్యక్రమం ముగిసిపోదని, చెరువులో వ్యర్థాలను తీసేస్తేనే పరిపూర్ణత లభిస్తుందన్నారు. శానిటేషన్ సిబ్బందికి అక్టోబరు 2 గాంధీ జయంతి రోజున సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

**అంత్యక్రియలకు హాజరైన మంత్రి...**

అక్కన్నపేట మండలం చౌటపల్లి మాజీ ఉప సర్పంచ్ చందు సోమయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ వారి అంత్యక్రియలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి భౌతికదేహానికి పూలమాలవేసి నివాళిఅర్పించి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని బరోసా ఇచ్చారు.

**మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి...**

అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామానికి చెందిన బండి లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించినవారిలో అక్కన్నపేటమండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య,నాయకులు రాజు, జగ దీష్, రాజు, రాజమౌళి, లక్ష్మారెడ్డి, హన్మంతరెడ్డి ఉన్నారు.

# కాంగ్రెస్ గేట్లు ఎత్తివేస్తే బిఆర్ఎస్ పార్టీ ఖాళీ

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

**నర్సాపూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:**

శివ్వంపేట మండలం గోమారంలో జరిగిన గణేశ్ నిమజ్జోనోత్సవ కార్యక్రమంలో జరిగిన చిన్న విషయాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు రాజకీయం చేస్తున్నాడని కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లోని ఆవుల రాజిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులను గూండాలని అనడం సబబు కాదన్నారు. నిన్నటిదాక మీ పార్టీలో ఉన్నవారే కాంగ్రెస్ పార్టీలో చేరగానే గూండాలయ్యారా అని ప్రశ్నించారు. మీ పదేళ్ల కాలంలో గూండాగిరి చేసింది బిఆర్ఎస్ నాయకులేనన్నారు. బిఆర్ఎస్ పాలనలో మీ కుటంబ సభ్యులు రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన సంస్కృతి మీదేనని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ గేట్లు ఎత్తివేస్తె బిఆర్ఎస్ పార్టీలో ఏ ఒక్కరూ మిగలరని నలుగురే దిక్కవుతారని బిఆర్ఎస్ పార్టీ అడ్రస్సే గల్లంతవుతుందన్నారు.గోమారంలో జరిగిన చిన్న విషయానికి హరీష్‌రావు గోమారానికి రావడం నీ స్థాయిని దిగజార్చుకున్నావని ఆయన ఎద్దేవా చేవారు. సిఎం రేవంత్‌రెడ్డి హుందాగా పాలన సాగిస్తుంటే ఆయనపై రెచ్చగొట్టే వాఖ్యలుచేస్తె సహించేది లేదన్నారు.బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేదని చెప్పారు. కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరితే దాడులు చేస్తారని ఆయన ప్రశ్నించారు. కొండగట్టు, మాసాయిపేటలో జరిగిన ప్రమాద సంఘటనలను చూడటానికి రాలేని మాజీ ముఖ్యమంత్రి కేసిఆరేనని అన్నారు. మేమే తెలంగాణా తెచ్చామని సంకలు కొట్టుకోవడంకాదు అన్ని వర్గాలు పోరాడితేనే తెలంగాణ వచ్చిందన్నారు. కేటిఆర్, హరీష్‌రావులు 50 యూట్యూబ్ చానెళ్ళను నిర్వహిస్తున్నారని దీంతో ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేస్తు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలలు మాత్రమే అయ్యిందని ఇప్పటికే ఇచ్చిన హామీలను అమలు చేశామని అది ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులపై లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. 5 సంవత్సరాల కాలంలో కెటిఆర్, హరీష్‌రావుల అరాచకాలను బయటకు తీసే సమయం వచ్చిందని అన్ని బయటపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చి మాసత్తాఏమిటో చూపిస్తామన్నారు. దీంతో బిఆర్ఎస్ పార్టీ అడ్రస్ లేకుండా గల్లంతవ్వడం ఖాయమని అన్నారు.నర్సాపూర్ ఎమెనమల్యేగా గెలిచిన మదన్‌రెడ్డిని మరల నిలబెడితేగెలిచేవాడని మదన్‌రెడ్డి లాంటి వాళ్లను ఎంతో మందిని బొంద పెట్టారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి సహకరించి అబివృద్ధికి కలిసిరావాలని లేనిపక్షంలో మీ అందరి బాగోతాలను బయటపెట్టడం తప్పదని ఆయన వెల్లడించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, నర్సిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నియోజకవర్గ ఇంచార్జులు ఆవుల రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సుహాసినిరెడ్డి, రవిందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలుసుజాత, లలితనర్సింగ్‌నాయక్, వినోద, నాయకులు శ్రీనివాస్‌గుప్త, గుర్రాల మల్లేషం, రిజ్వాన్, హబీబ్‌ఖాన్, డి.ఆంజనేయులుగౌడ్, రుస్తుంపేట అశోక్,రాధాకృష్ణాగౌడ్, ఉదయ్‌కుమార్, ఎద్దు మల్లేష్‌యాదవ్, ఉదయ్‌కుమార్, రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, రశీద్, అజ్మత్, అప్పు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తులు తదితరులు పాల్గొన్నారు.



పాల్గొని మాట్లాడుతున్న మైనంపల్లి హన్మంతరావు,

# పట్టా గోరంత...సాగు కొండంత

### ◆ చెరువుల శిఖం...కబ్జాలతో ఖతం ◆ అన్యాక్రాంతం అవుతున్న చెరువులు, కుంటలు

**పాపన్నపేట, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కబ్జాకు గురైన చెరువులు, కుంటలను కాపాడేందుకు హైడ్రా ఏర్పాటు చేసి ఉక్కు పాదం మోపుతుండటతో కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరుగులు పెడుతున్నాయి. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో ఏర్పాటు చేసుకున్న పెద్ద పెద్ద భవనాలు నేలమట్టం అవుతున్నాయి. అయితే జిల్లాలో సైతం చెరువుల శిఖాలు కబ్జాకు గురికావడంతో వందల ఎకరాల చెరువులు నేడు పదుల ఎకరాల్లోకి వచ్చాయి. ప్రభుత్వం జిల్లాల్లోని కల్పతరువులైన చెరువుల శిఖాలపై దృష్టి సారిస్తే బావితరాలకు ప్రయోజనం చేకూర్చుతాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.కాకతీయుల కాలంలో నిర్మించిన చెరువులు శిఖాలు కబ్జాలకు గురై కుంటలను తలపిస్తున్నాయి. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మెదక్‌జిల్లా వరి ధాన్యాం కేంద్ర బాండాగారంగా పేరుంది. మెతుకు సీమగా విరాజిల్లుతున్న సీమలో పాపన్నపేట మండలం వరి ధాన్యం పండించడమే ప్రధాన ఆధారం. గత పాలకుల నిర్లక్ష్యమో చెరువుల పునరుద్దరణకు నోచుకోకపోవడంతో గ్రామ చెరువుల శిఖం భూ బకాసురుల చెరల్లోకి వెళ్లడంతో చెరువులు, కుంటలుగా మారిపోతుండడాన్ని గమనించిన బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కోట్లాది రూపాయలు వెచ్చించి చెరువుల పునరుద్ధరణకు(మిషన్‌కాకతీయ) శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం నిధులు మంజూరుచేసినా పనుల నిర్వహణ మాత్రం నామామాత్రంగానే కొనసాగాయని చెప్పకతప్పదు. కబ్జాలకుగురైన చెరువుల మాత్రం కబ్జాదారుల నుంచి విడిపించుకోవడంలో విఫలయ్యారని రైతులు ఆవేదన చెందతూ వచ్చారు. మండలంలోని 36 గ్రామ పంచాయతీ ఉండగా 42చెరువులు, 30వరకు కుంటలు ఉన్నాయి. మిషన్ కాకతీయ పథకంలో 19 చెరువుల పునుద్దరణ పనులు 2 విడతల్లో 16 చెరువులు మూడవ విడతల్లో మిగతా చెరువుల పునరుద్దరణ మరమ్మత్తు పనులు చేపట్టింది తప్పితే కబ్జాకోరల్లోని కాపాడే యత్నం చేయలేదన్న ఆరోపణలు బలంగా వినిపించాయి. మండల పరిధిలోని పాతలింగాయపల్లి పెద్ద చెరువు సర్వే నంబర్ 531లో 134.10 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా నేడు కేవలం 50 ఎకరాల మేర చెరువు శిఖం కబ్జాకు గురైంది. కొత్తపల్లి పటేల్ చెరువు 27 ఎకరాలు ఉండగా అది 10 ఎకరాల మేర నేడు లేదు. అబలాపూర్, పాపన్నపేట, యూసుఫ్‌పేట, కుర్తివాడ, నార్సింగి, నాగసాన్‌పల్లి గ్రామాలతో పాటు మండల పరిధిలోని చెరువులు, కుంటల శిఖాలు కబ్జాకు గురైనట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



అలుగు వద్ద చెరువును దున్ని పంట పొలాలుగా మార్చిన దృశ్యం

**-భూమి గోరంత...సాగు కొండంత...**

చెరువుల శిఖం భూములను చదును చేస్తూ కబ్జాలకు పాలప్పడున్నారని గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. చెరువు పక్కన ఉన్న తనకు ఉన్న కొంత భూమిని ఆసరాగా చేసుకుని శిఖం భూముల్లో పంటల సాగు చేసుకోవడంతో చెరవులు, కుంటలు కుదించుకుపోయాయి. చెరువులు కబ్జాకు గురవుతున్నా సాగునీటి అధికారులు, రెవిన్యూ అధికారులు మాత్రం తమకేం పట్టనట్లుగా వ్యవహరించడం సరికాదని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నిబంధనలు గాలికి...అధికారులు వెళ్లరు జోలికి...**

చెరువులను పునరుద్దరించి పూర్వవైభవం తెచ్చేందుకు పథకాన్ని ప్రవేశపెట్టి నబంధనల ప్రకారం చెరువుల పునరుద్దరణ మరమ్మతులు చేపట్టే విధంగా నిబంధనలు ఉన్నా అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రభుత్వ లక్ష్యం నిరుగారుతున్నాయన్న ఆరోపణులు మెండుగా ఉన్నాయి. మిషన్‌కాకతీయ పనులు చేపట్టే ముందు చెరువుల శిఖం హద్దులను గుర్తించి శిఖం కబ్జాకు గురికాకుండా కందకాలను తీసి పునరుద్దరణ పనులు చేపట్టాల్సి ఉండగా అధికారులు నిమంధనలు పాటించకుండా పనులు నామమాత్రంగా పూర్తి చేశారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.



మాట్లాడుతన్న కలెక్టర్ రాహుల్‌రాజ్, చిత్రంలో ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

## రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలి

### -మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, ప్రమాదాలను నివారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి, సంబంధిత ఆర్ అండ్ బీ, నేషన్ హైవే, మున్సి పాలిటీ, టౌన్ ప్లానింగ్, పోలీస్, రవాణా సంబంధిత శాఖలతో జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ద్విచక్రవాహనాల, లైట్ మోటార్ వెహికిల్స్ మూలంగా హెచ్చు సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ వాడకం, ఫోర్ వీలర్స్‌కు సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరని అన్నారు.సంబంధిత అధికారులు ప్రమాద నివారణ చర్యలను వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్‌ల వద్ద ప్రమాద హెచ్చరికలనఉ వాహనదారులకు కనబడే విధంగా ఏర్పాటుచేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ వైద్యం కోసం 108 సేవలు అందుబాటులో ఉంచాలని చెప్పారు. జిల్లాలో గత సంవత్సర ప్రమాదాలు, ఈ సంవత్సరం జరిగిన ప్రమాదాలు బేరీజు వేసుకొని ప్రమాదాల నివారణకు చేపట్టిన, చేపట్టాల్సిన అంశాలను కూలంకశంగా పరిశీలించి తద్వారా నివారణ మార్గాలపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవచ్చన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణపై జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతరం సంబంధిత అధికారుల సమన్వయంతో పనిచేస్తుందని, ప్రమాదాలపై వాహనదారులకు తగు సూచనలు చేస్తూ వాహన తనిఖీలు నిర్వహించి ఫైన్ వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండర్ బీ ఈఈ సర్థార్ సింగ్, నేషనల్ హైవే పీడీ మాదవి, టౌన్ ప్లానింగ్ అధికారి భూపి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలను పటిష్టపరచాలి

### పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి శశిధర్‌శర్మ, ఇంద్రసేనారెడ్డి

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**



మాట్లాడుతున్న పిఆర్‌టియు నాయకులు

ప్రాథమిక విద్యావ్యవస్థ అరకొర వసతులతో ఉపాధ్యాయుల కొరతతో రోజు రోజుకూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఉపాధ్యాయుల సర్దుబాటు పేరిట అనధికారిక రేషనలైజేషన్ జరుపుతూ 1267 పేరుతో ప్రభుత్వం విడుదలచేసిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని పిఆర్‌టియు(టిఎస్) జిల్లా అధ్యక్షుడు అదరాసుపల్లి శశిధర్‌శర్మ, ప్రధాన కార్యదర్శి మల్లుగారి ఇంద్రసేనారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలలను పటిష్టపరిచే దిశగా ఆలోచించాలన్నారు. బదిలీ అయిన ఎస్జిటి ఉపాధ్యాయులను రిలీవ్‌చేసిన తర్వాత ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయో అక్కడ డిఎస్సీ ద్వారా ఖాళీలను భర్తీ చేయాలన్నారు. డిఎస్సీ అలస్యమైతే విద్యా వలంటీర్లను నియమించాలన్నారు. అసంబద్దమైన ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ప్రాథమిక పాఠశాలలు పటిష్టంగా ఉంటేనే ఉన్నత పాఠశాలలు బలంగా ఉంటాయన్నారు. ప్రాథమిక పాఠశాల్లో నాణ్యమైన విద్యను అందించాలంటే ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు, ప్రతి పాఠశాలలో 5 గురు ఉపాధ్యాయులు,ఒక ప్రధానోపాధ్యాయుడు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రభుత్వం అసంబద్ధంగా ఇచ్చిన సర్దుబాటు జీవోను వెంటనే ఉపసహంరించుకోవాలని లేదంటే పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు.

### కెటిఆర్‌కు సిఎం కుర్చీపై ఉన్న సోయి సిరిసిల్ల ప్రజలపై లేదు

**టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్**

**రామాయంపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** మాజీ మంత్రి టీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఇంకా అధికార దాహం తీరలేదని, కల్వకుంట్ల తారక రామారావుకు సీఎం కుర్చీపై ఉన్న సోయి సిరిసిల్ల ప్రజలపై లేకపోవడం దురదృష్టకరమని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ విమర్శించారు. సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు కనబడడం లేదంటూ స్థానిక నియోజకవర్గ ప్రజలే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయాన్ని కేటీఆర్ గమనించాలన్నారు. కేటీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబం పైన విమర్శలు చేసే నైతిక హక్కు లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి కుటుంబ పాలన, ఫామ్‌హౌస్ రాజకీయాలు రావని తెలిపారు. ప్రజాపాలన అందిస్తున్న రేవంత్‌రెడ్డిపై విమర్శలు మాని నిన్ను నమ్మి ఓట్లు వేసిన సిరిసిల్ల ప్రజలకు సేవ చేసుకోవాలని రామచంద్రగౌడ్ హితవుపలికారు.

### పరవళ్లు తొక్కుతున్న మంజీరా-దుర్గమ్మ ఆలయం మూసివేత

**పాపన్నపేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** సింగూరు ప్రాజెక్టు నుంచి 11వ గేటు ఎత్తి దిగువకు వరదనీరు వదలడంతో ఏడుపాయల వనదుర్గా ప్రాజెక్టు వైపు నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయాన్ని మంగళవారం మూసివేశారు. వనదుర్గ ప్రాజెక్టుకు గుండా 8000పై చిలుకు క్యూసెక్కుల నీరు పొంగిపొర్లుతూ ఆలయం ముందు నుంచి ప్రవహిస్తుండటంతో ముందు జాగ్రత్తలో భాగంగా ఆలయాన్ని మూసివేసినట్లు ఆలయ అర్చకులు పేర్కొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

### కంది పంటను పరిశీలించిన శాస్త్రవేత్త

**జహీరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలతో దెబ్బతిన్న కందిపంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బిక్షపతి, న్యాల్‌కల్ మండలం బసంత్‌పూర్‌లోని వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం బూచినెల్లిలో రైతులు సాగుచేస్తున్న కంది పంటలను పరిశీలించారు. సెప్టెంబరు మొదటి, రెండు వారాలలో కురిసిన వర్షాలతో కందిచేనులో నీరు నిల్వఉండటంతో భూమిలో అధికంగా పదునుకావడంతో భూమిలో ఫ్యుజేరియం, ఫైటోప్తోరా శిలింద్రములు ద్వార ఎండు తెగులు వ్యాపించడం జరిగిందని డాక్టర్ విజయ్‌కుమార్, బిక్షపతి అన్నారు. తెగులు తీవ్రమైన దశలో గుంపులు గుంపులుగా మొక్కలు ఎండిపోవ డాన్ని గమనించినట్లు పేర్కొన్నారు. తెగులు నివారణకు మాంకోజెబ్ 3 గ్రాములు లేదా మెటలాక్సిల్ 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి మొక్క మొదట్లో బాగా తడిచేలా నాజిల్ తీసి పిచికారి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి స్రవంతి, ఆత్మ బీటిఎం చరణ్, రైతులు మహేశ్వర్, గురునాథ్, గోపాల్‌రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్లు సామాజిక సేవలో భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే తలసాని



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో సమావేశమైన ఎస్. ఆర్.నగర్ సీనియర్ సిటిజన్స్

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** సీనియర్ సిటిజన్స్ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఆరోగ్య పరిరక్షణ పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఎస్. ఆర్.నగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ప్రతినిధులు మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వచ్చే నెల అక్టోబర్ 4వ తేదీన ఎస్. ఆర్.నగర్ కౌన్సిల్ కార్యాలయంలో జరిగే సత్య నారాయణ స్వామి వ్రతానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ అధ్యక్షుడు మానిక్ రావ్ పాటిల్, ప్రతినిధులు యాదగిరి, పార్థసారిథి, మాణిక్ రావ్, ఆర్.సీ.కుమార్, కృష్ణ దేవ్ గౌడ్,క్రిష్ణా రెడ్డి, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో చట్టంలో సవరణ చేయాలి

**తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న పులిగారి గోవర్ధన్‌రెడ్డి

**ముషీరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, పోక్సో చట్టంలో సవరణ చేయాలని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం చైల్డ్ పోర్న్‌పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అశ్లీల దృశ్యాలు కలిగి ఉండటం, వాటిని డౌన్‌లోడ్ చేయటం, వీక్షించటం కూడా నేరమేనని సుప్రీం కోర్టు సరైన సమయంలో తీర్పు ఇవ్వటం అభినందనీయమని కొనియాడారు. పసిబిడ్డలపై, చిన్నారులపై లైంగిక అకృత్యాలకు, అమానుష చర్యలకు ప్రేరేపిస్తున్న దుర్వ్యసనాలకు అడ్డుకట్ట వేసే దిశగా కేంద్ర ప్రభుత్వం పోక్సో చట్టంలో సవరణలు తేవాల్సి అనివార్యం ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, లైంగిక విద్యపై, పోక్సో చట్టంలోని నిబంధనలపై పాఠశాల స్థాయి నుండే అవగాహన కల్పించాలని, విస్తృత స్థాయిలో చైతన్య పరిచే కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కే.రాజిరెడ్డి, సూర్యప్రకాష్, జి.చంద్రశేఖర్‌రెడ్డి, నాగేశ్వర్, రమేష్, నోముల కృష్ణగౌడ్, కే.కొండల్‌రెడ్డి, జి.సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

**టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు సాయిబాబా**

**ముషీరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** అక్రమదారులు ఎవరైనా హైడ్రా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా కోరారు. మంగళవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమలుకాని హామీలతో, ఆచరణకు నోచుకోని వాగ్ధానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామంటూ హైడ్రా పేరుతో కొత్త నాటకానికి తెర లేపిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుచరుల కట్టడాలు కూల్చి వేయటానికి మీన మేషాలు లెక్కిస్తున్న హైడ్రా సామాన్య, మధ్య తరగతి ప్రజల్ని టార్గెట్ చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ దొరల పాలన అనుకుంటే దొరలను మించిన పాలన కాంగ్రెస్ సాగిస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి దౌర్భాగ్యమైన విధానాలను మానుకోవాలని సూచించారు. ఎలాంటి అధికారం లేని పీసీసీ పదవిలో మాత్రం బలహీన వర్గాల నాయకుడిని కూర్చోపెట్టి బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. రాబోయే స్థానిక ఎన్నికల లోపే బీసీ కుల గణన చేపట్టి, వాటి ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, రాజు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజా సమస్యల పరిష్కరానికి కృషి చేయాలి



బోరబండ సైట్ 2లో కార్పోరేటర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో పాల్గొన్న కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్.

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు ఎపుడు అందుబాటులో ఉండి వాటి పరిష్కారానికి తగిన విధంగా కృషి చేయాలని గ్రేటర్ మాజీ ఉపమేయర్ బోరబండ కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్ అన్నారు. మంగళవారం బోరబండలోని ఎన్ఆర్ఆర్‌పురం సైట్ 2 కార్పోరేటర్ క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వీధి దీపాలు పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజి, మంచినీరు వంటి సమస్యలు తలెత్తకుండా తగిన విధంగా పనులు చేపట్టాలన్నారు. ప్రనజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి వాటి శాశ్వత పరిష్కారానికి పనులు చేపట్టాలని సూచించారు. తాను అన్ని వేళల అందుబాటులో ఉంటూ ఎప్పటికపుడు ప్రజా సమస్యలను స్వయంగా వెళ్ళి పరిశీలిస్తానని పేర్కొన్నారు. ఈసమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్ట్రీట్ లైట్ మల్లిఖార్జున్, ఈఈఎస్ఎల్ జోనల్ ఇన్‌చార్జ్ నజీరుద్దీన్, సూపర్ వైజర్ చంటి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ నరేష్, నాక్ ఇంజనీర్ అభినవ్, ఎస్ఎఫ్ఏలు హేమలత, శ్రీనువాస్, భాస్కర్, అఖిల్, గనేష్, భిక్షమయ్య పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులతో పరస్పర చర్చ కార్యక్రమం

**కొంపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** కొంపల్లి మునిన్సిపల్ పరిధిలో ఉన్న దూలపల్లి పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ వినియోగదారులతో పరస్పర చర్చ కార్యక్రమాన్ని మంగళవారం విద్యుత్ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిజిఎం కె.సాయిబాబా, ఎస్ఈ ఎం.రవికుమార్, డిఈ పి.శ్రీనాథ్‌రెడ్డి, ఏడిఈ సత్యనారాయణ, కొంపల్లి ఏఈ వినాయక రాథోడ్‌లు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే నా ప్రథమ కర్తవ్యం : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** నియోజకవర్గ అభివృద్ధే నా ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మంగళవారం పేట్ బషీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో 93 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులపై అలాగే 46 కోట్లతో చేపట్టనున్న పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడంలో భాగంగా చేపడుతున్న లింక్ రోడ్ల నిర్మాణ పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. చెరువల సుందరీకరణలో భాగంగా పెదనడ చెరువు, పరికి చెరువు, ఫాక్స్ సాగర్, వెన్నెలగడ్డ చెరువలను అభివృద్ధి పరిచి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని పిక్నిక్ స్పాట్ లాగా తీర్చిదిద్దాలన్నారు. వైకుంఠ ధామాలను అభివృద్ధిలో భాగంగా కళావతి నగర్, భగత్‌సింగ్‌నగర్, పద్మానగర్ ఫేజ్2, అంబేద్కర్ నగర్, దేవేందర్ నగర్, చంద్రగిరి నగర్ ముస్లింగ గ్రేవ్ యార్డ్, అయోధ్య నగర్ వైకుంఠధామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్‌లుగా తీర్చిద్దేందుకు ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. వర్షాకాలంలో



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద

లోతట్టు ప్రాంతాలలో నీరు నిలవకుండా నాలాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వర్షపునీరు నిల్వ ఉండకుండా కాలువలు నిర్మాణం చేపట్టాలన్నారు. క్రీడామైదానాలు, పార్కుల సుందరీకరణ, జంక్షన్ల అభివృద్ధి, బతుకమ్మ ఘాట్‌ల నిర్మాణం, రహదారుల అభివృద్ధిపై సమీక్షా సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఈఈలు లక్ష్మీ గణేష్, కిష్టప్ప, డిఈ రూపాదేవి, పాపమ్మ, శిరీష, ఏఈలు మల్లారెడ్డి, కళ్యాణ్, తిరుపతి, స్వాతి, రవీందర్ పాల్గొన్నారు.

# ఇబ్రహీంభాగ్ చెరువులో చెత్త తొలగించిన మణికొండ అధికారులు

**నార్సింగి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంభాగ్ చెరువులో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా అధికారులు, సిబ్బంది అంతా కలిసి చెత్తను తొలగించారు. గుర్రపు డెక్కను, ప్లాస్టిక్ డబ్బాలు, పాత బట్టలు ఇతర వ్యర్థాలను తీసివేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ గాలి,నీరు,మట్టి ప్రాణుల మనుగడకు ఎంతో అవసరమని, వీటిని కాలుష్యం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రసాయనాలు, ప్లాస్టిక్‌ల వాడకం విరివిగా పెరుగడం వలన అవి భూమి, నీరు, గాలిని కలుషితం చేస్తున్నాయన్నారు. జీవులకు మేలు చేసే కొన్ని మంచి బ్యాక్టీరియాలు కూడా రసాయనాల వాడకం వలన భూమి,గాలి,నీటిలో చనిపోతున్నాయన్నారు. అలాగే వాడి పాడేసిన ప్లాస్టిక్ కవర్లు, డబ్బాలు, పిన్నీస్, దువ్వెన, బిందెలు, బకెట్లు ఇలా అన్నీ కరిగిపోయేందుకు వందల ఏళ్లు పడుతుందన్నారు. విజ్ఞానంను పెంచుకున్న మనం, విచక్షణతో ఆలోచించి సాధ్యమైనంత వరకు రసాయనాలు, ప్లాసిక్ సామాగ్రి వాడకంను తగ్గించుకోవాలని, అవసరమైతే పూర్తిగా మానుకుంటే మేలు చేసినవారం అవుతామన్నారు. సముద్రాలు, నదులు, కుంటలు, చెరువులు ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలే దర్శనమిస్తుండడం ఆందోళన కలిగిస్తుందన్నారు. మనమంతా తిరిగి



మణికొండ మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంభాగ్ చెరువులో చెత్తను తొలగిస్తున్న కమీషనర్ ప్రదీప్ కుమార్, సిబ్బంది దృశ్యం

ప్రాకృతిక జీవనంను గడిపితేనే మనతో పాటు చుట్టూ ఉన్న పశు,పక్షాదుల ప్రాణాలను కాపాడుకున్న వారమవుతామని కమీషనర్ ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మేనేజర్ శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి -డిసి రవి కుమార్



**అత్తాపూర్ సెప్టెంబరు24,ప్రభాతవార్త :** పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామని డిసి రవి కుమార్ పేర్కొన్నారు.స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గణేష్ నగర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛత పై డిసి అవగాహన కల్పించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం డిసి రవి కుమార్ మాట్లాడుతూ.... విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతపై అందరికీ అవగాహన కల్పించాలని విద్యార్థి దశ నుండే శుభ్రతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోని వ్యాదుల భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్వచ్ఛతతోనే ఆరోగ్యంగా ఉంటామని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ నగర్‌ను అభివృద్ధి చేస్తా -ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**అత్తాపూర్ సెప్టెంబరు24,ప్రభాతవార్త :** మార్కండేయ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారులతో కలిసి పరిశీలించి అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు సిద్ధం చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.ప్రజాపాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ప్రభుత్వం ఇస్తుందన్నారు.మంగళవారం మార్కండేయ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బస్తీవాసులు ఎమ్మెల్యేను కలిసి తమ కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు.దాంతో స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో కలిసి మార్కండేయ నగర్‌లో పర్యటించి ఆయా సమస్యలు గుర్తించి ప్రణాళికలు రూపొందించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనుల కోసం కావాల్సిన నిధులను మంజూరు చేయించి,ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఏరువ సత్యనారాయణ,కోట జగదీష్,పగిడిమర్రి సూర్యనారాయణ,ప్రస్తుత అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వీడెం రమేష్,కోట శ్యామ్ కుమార్,స్థానిక పెద్దలు భూసం కాళిదాస్ ,శిరందాసు నరేందర్,శ్రీనివాస్ రెడ్డి,మంగలి చంద్రయ్య,అంజయ్య,యూత్ అధ్యక్షుడు కోట పవన్ కుమార్,ప్రతినిధులు ఉడుత సురేష్, బాత్కు విజయ కుమార్,శిరందాసు,ప్రభాకర్,గంజి ధనంజయ్,తదితరులు ఉన్నారు

## మూసి పరివాహక ఇళ్లను కూల్చివేస్తే సహించేది లేదు

**హైదరాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** గోల్నాక డివిజన్‌లోని న్యూ తులసీరామ్‌నగర్ మూసి పరివాహక బాధితులకు అన్యాయం చేస్తే సహించేది లేదని స్థానిక కార్పోరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. మంగళవారం మూసి బాధితులతో కలిసి ఆమె ధర్నా దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో ఒక్క ఇంటికి కూడా నష్టం కలిగించవద్దని, గత 30 సంవత్సరాలుగా పేదలు కష్టపడి ఇళ్ళు నిర్మించుకున్నారని, ఇప్పుడు హైడ్రా పేరుతో పేదల ఇళ్ళను కూల్చడం ఎంత వరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. ఇక్కడ ఇళ్ళను కూల్చడానికి బుల్డోజర్లు వస్తే తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అడ్డుకుంటామని ఆమె హెచ్చరించారు. పేదల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేస్తామనడం న్యాయం కాదన్నారు. మూసి బాధితులు మాట్లాడుతూ తమ ఇళ్ళను కూల్చివేయడానికి వస్తే ఆత్మహత్యలకు పాల్పడతామని హెచ్చరించారు. ఇళ్ళను కూల్చితే ప్రభుత్వం తమ శవాలను చూడాల్సి వస్తుందన్నారు.

### సిఎం రేవంత్ రెడ్డి చొరవతో రూ.50కోట్లను విడుదల : విజయ డెయిరీ చైర్మన్

**తార్నాక, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాడి రైతుల శ్రేయస్సు కోసం రూ.50కోట్లను సీఎం రేవంత్ రెడ్డి చొరవతో విడుదల చేసేందుకు అంగీకరించారని తెలంగాణ డెయిరీ డెవలప్ మెంట్ సొసైటీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ఆయన మంగళవారం లాలాపేట్‌లోని విజయ డెయిరీ కార్యాలయంలో చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని గతంలో ఎన్నడు లేని విధంగా సీఎం రూ. 50 కోట్లను ఇచ్చేందుకు ఒప్పుకున్నారని తెలిపారు. ప్రభుత్వం అందజేయనున్న రూ. 50 కోట్లతో పాడి రైతులకు త్వరలోనే బిల్లులు చెల్లించబోతున్నట్లు వెల్లడించారు.పాడి రైతులకు ఇచ్చే ప్రోత్సాహక బిల్లులు గత జులై నెల నుంచి మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని వారికి రెండు విడుతల్లో చెల్లిస్తామని హామి నిచ్చారు. హైదరాబాద్ నగరంలో పక్క రాష్ట్రాల డెయిరీలు తక్కువ ధరలకే పాలు పాల ఉత్పత్తులు విక్రయిస్తుండటంతో విజయ డెయిరీ ఉత్పత్తుల అమ్మకాలు పడిపోయాయని తెలిపారు. నిత్యం 4.20 లక్షల లీటర్ల పాలను సేకరిస్తున్నామని చెప్పారు. విజయ డెయిరీ ద్వార నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను విక్రయిస్తున్నామని పేర్కొన్నారు. లాభాపేక్షలేకుండా నాణ్యమైన పాల ఉత్పత్తులను అందజేయడంతో పాటు రైతులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. నష్టాల్లో ఉన్న డెయిరీని ఖర్చులను తగ్గించుకుంటూనే భవిష్యత్‌లో లాభాల బాటలోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం రంగసంస్థలకు ముఖ్యంగా విద్యాసంస్థలు, దేవాయలాలకు విజయ పాలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోబోతుందన్నారు. డెయిరీలో చిన్న చిన్న లోటు పాట్లు ఉన్నాయని త్వరలో వాటిని అదిగమిస్తామని చెప్పారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం..



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ నరేష్

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నిర్వహిస్తున్న బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం శేరిలింగంపల్లి అసెంబ్లీ, వివేకానంద నగర్ డివిజన్‌లోని సుమిత్ర నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ బిజెపి సభ్యత్వ కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నరేష్ విచ్చేసి సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి ఆకాంక్షించే వాళ్ళందరూ నరేంద్ర మోడీకి మద్దతుగా బిజెపిలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నరేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు నర్సింగరావు, సీనియర్ నాయకులు శ్రీహరి యాదవ్, శంకరన్న, లలితరెడ్డి, మమత హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిపై దాడి..బంగారు ఆభరణాల చోరీ

**శామీర్‌పేట్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** ఒవృద్ధురాలిపై దాడి చేసి గుర్తుతెలియని వ్యక్తులు బంగారు, వెండి అభరణాలతో ఉడాయించిన సంఘటన మేడ్చల్ జిల్లి శామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడకు చెందిన వృద్ధురాలు చెవ్వ రాములమ్మ ఇంటి పక్కన 15 రోజుల క్రితం గుర్తుతెలియని కుటుంబం అద్దెకు దిగారు. ఆకుటుంబంతో చనువుగా ఉంటున్న రాములమ్మను పుట్టినరోజు ఉందని ఇంటికి రమ్మని పిలిచారు. మంగళవారం గుర్తుతెలియని కుటుంబం ఇంటికి వచ్చిన రాములమ్మకు మద్యం తాగించి మద్యం మత్తులో ఉండగా నోట్లో బట్టలు కుక్కి ఆమె ఒంటిపై ఉన్న 10 తులాల బంగారం, 25 తులాల వెండి అభరణాలను దోచుకొని ఇంటి తలుపుమూసి పారిపోయారు. నోట్లో బట్టలు తీసేసి రాములమ్మ లబోదిబోమంటు అరవడంతో గమనించిన స్థానికులు తలుపులు తీసి చూశారు. రాములమ్మ గొంతు, చెవి, ముక్కు భాగంలో గాయాలై రక్తస్రావం కావడంతో రోధిస్తూ జరిగిన విషయం చెప్పడంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అంబులెన్సులో ములుగులోని ఆర్‌వీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తనపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి బంగారు, వెండి అభరణాలు దోచుకున్నారని బాధితురాలు తెలుపడంతో ఆమె కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా శామీర్‌పేట్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## అనుమానంతో భార్యపై చిత్రహింసలు....

**-ప్రాణాపాయంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళా**

**కొత్తూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** అనుమాన నేపథ్యంతో భార్యను చిత్రహింసలు పెట్టి చావు దెబ్బలు కొట్టిన ప్రబుద్దుడు కొత్తూర్ పురపాలిక పరిధిలోని తిమ్మాపూర్‌కు చెందిన కోస్గి జంగయ్య అతని భార్య కోస్గి అనితను గత సంవత్సరం నుండి అక్రమ సంబంధం ఉందని నెపంతో మానసికంగా,శారీరకంగా వేధిస్తూ నిన్న సోమవారం ఉదయం 10గంటల సమయంలో కోస్గి జంగయ్య అతని భార్య అనితను తీవ్రంగా కొట్టాడు. ఆమె ప్రస్తుతం శంషాబాద్ లిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాపాయస్థితిలో ఉంది. ఈ విషయంపై కోస్గి అనిత అన్న బక్కని రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ నరసింహారావు తెలిపారు.

## అనుమానస్పదంగా యాదయ్య మృతి

**మొయినాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** నాగిరెడ్డి గూడ గ్రామంలో ఓ వ్యక్తి అనుమానస్పదంగా మృత్తి చెందినాడు, మొయినాబాద్ మండలంలోని నాగిరెడ్డి గూడ గ్రామంలో దాసర్ల యాదయ్య, (45) గోల్లపల్లి గ్రామం, శంషాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లాకు చెందిన వ్యక్తి కుటుంబంతో సహ వచ్చి రోజు కూలి చేస్తు జీవనం కోనసాగిస్తున్నారు, పిర్యాదు మృతుడి కూతురు, విడగోట్టే శైలజా ఇచ్చిన పిర్యాదు ప్రకారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు అంజయ్య, వారి చిన్నాన్న దాసర్ల సంజీవ (38) మృతుడి తల్లి తొ సహ అందరు కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నట్లు తెలిపారు, 23,09,2024 సోమవారం రాత్రి పదిగంటల పమయానికి డబ్బుల విషయంలో మృతుడు యాదయ్యకు వారి సహోదరుడు సంజీవకు గోడవ జరిగిందని, తరువాత వారు ఇంట్లోకి పడుకున్నారు, ఉదయం 7 గంటలకు పిర్యాదుదారుని తన తండ్రిని నిద్రలేపడానికి వెల్లగా అతడు చనిపోయి ఉన్నాడని పిర్యాదుచేశారు, ఇట్టి విషయంలో పోలీసులు కేసు నమోదుచేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,

## పిడుగు పాటుకు ఆవు మృతి

**కొందుర్గు,సెప్టెంబర్ 24,(ప్రభాతవార్త):** పిడుగు పాటుకు ఆవు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తంగెళ్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. సోమవారం రాత్రి దాదాపు 10గంటల సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షంలో గ్రామానికి చెందిన బైకని లింగం పశువులు షెడ్‌పై పిడుగు పడింది. దీంతో అందులో ఉన్న, సుమారు లక్షా విలువ గల ఆవు ఖాలి బూడిదయినట్లు బాదితుడు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

## కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి : దీపాంకర్ పాల్




సమావేశంలో పాల్గొన్న తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్,జెవెల్లరీ కార్మికులు

**చార్మినార్,సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** బెంగాలీ జెవెల్లరీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అన్ని విధాల కృషి చేస్తానని తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్ అన్నారు. పాతబస్తీ నయాపూల్‌లోని మినార్ గార్డెన్‌లో జరిగిన అల్ బెంగాలీ జెవెల్లరీ వర్క్బర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతనగరంలో వేలాది మంది బెంగాలీ జెవెల్లరీ కార్మికులు ఉన్నారని, ఆభరణాల కార్మికులకు తన మద్దతు ఉంటుందని తెలియజేశారు.బెంగాలీ జెవెల్లరీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటానికి పాటు పడతానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్ బెంగాలీ జెవెల్లరీ వర్క్బ వెల్ఫేర్ ట్రస్టీ ప్రతినిధులు హిరణ్మయి,తుంప,శంభురాయ్,బచ్చు,హబీబ్,ఉత్తమ్,బరుణ్,శ్రీ మంత్,శ్యామల్, తపోస్.సుషాంత్,గౌతమ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### శ్రీ భ్రమరాంబ దేవాలయంలో దేవి నవరాత్రి మహోత్సవాలు

**చార్మినార్,సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ చాంద్రాయణగుట్టలోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ దేవి సమేత,శ్రీ చెన్న మల్లి ఖార్జున స్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా శ్రీ దేవి నవరాత్రి మహోత్సవాలను నిర్వహించనున్నామని దేవాలయం నిర్వాహకులు కోటీ అనిల్ కుమార్,కోటి హరీష్ కుమార్‌లు తెలిపారు.ప్రతీ సంవత్సరం మందిరంలో దసరా సందర్భంగా శ్రీ దేవి నవరాత్రి మహోత్సవాలను వైభవంగా జరుపుతున్నామని,ఈ సంవత్సరం ఘనంగా ఉత్సవాలు నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేశామని వారు తెలియజేశారు.ప్రతీ రోజు దేవాలయంలో రుద్ర హోహం,చండీ హోమం,సహస్ర నామార్చన,కుంకుమార్చన తదితర కార్యక్రమాలు జరగనున్నాయని వారు వెల్లడించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి,అమ్మవార్ల అనుగ్రహం పొంద వలసినదిగా కోరుతున్నామని వారు తెలిపారు.

## బస్సులు నడపాలని ఆర్టీసి సిఓఓకు వినతి



కిస్మత్‌పూర్, కాళీమందిర్ ప్రాంతాలకు ఆర్టీసి బస్సులు నడుపాలని సిఓఓ రవీందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మల్లారెడ్డి.

**నార్సింగి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగిర్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్, కాళీమందిర్ ప్రాంతాలకు ఆర్టీసి బస్సులు నడుపాలని కోరుతూ బహుజన సాహిత్య అకాడమి బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డు గ్రహిత యాస మల్లారెడ్డి ఆర్టీసి సిఓఓ రవీందర్‌కు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలో వందకుపైగా కొత్త కాలనీలు ఏర్పడ్డాయని, వేలాదిగా ప్రజలు వచ్చి నివసిస్తున్నారన్నారు. విశాలమైన రోడ్లు ఏర్పడ్డాయని, ప్రజారవాణ వ్యవస్థలో అగ్రగామి అయిన ఆర్టీసి బస్సులు లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. కిస్మత్‌పూర్, సాయిబాబా కాలనీ, డిఫెన్స్ కాలనీ, హిమాయత్ సాగర్, ఓంనగర్ ప్రాంతాలతో పాటు ఇతర అనేక కాలనీల మీదుగా ఆర్టీసి బస్సును నడిపితే ఆర్టీసికి ఆదాయం, ప్రజలకు సౌకర్యం రెండూ ఏర్పడుతాయన్నారు. వేలాది మంది ప్రజలు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేసుకునే వారు ఆర్టీసి బస్సులు మా ప్రాంతంలో నడిపిస్తే బాగుంటుందని కోరుకుంటున్నారని తెలిపారు. గతంలో కొన్ని కాలనీలను కలుపుతూ ఆర్టీసి బస్సులు నడిపారని, కరోనా సమయంలో నిలిపి వేశారని, తిరిగి వాటిని పునరుద్ధరించకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. రాజేంద్రనగర్, ముషీరాబాద్, మెహిదీపట్నం డిపోలకు చెందిన బస్సులు నడిపితే ఆదాయం గణనీయంగా పెరుగుతుందన్నారు. ఆర్టీసి బస్సులు లేకపోవడం వలన నిత్యం ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర రవాణా కేంద్ర కార్యాలయం చీఫ్ రవీందర్‌కు విన్నవించామని మల్లారెడ్డి తెలిపారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారని, ఆర్.ఎం, డిఎంలకు ఆర్టీసి బస్సుల పునరుద్ధరణ, కొత్త బస్సులు నడుపాలని ఆదేశిస్తామని మల్లారెడ్డి వివరించారు.

## మహాకవి గురజాడ అప్పారావు

**-సిబిఐ కోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతిశర్మ**



ప్రసంగిస్తున్న సిబిఐ కోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతిశర్మ

**చిక్కడపల్లి సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** మహాకవి గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి సిబిఐ కోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతిశర్మ అన్నారు. ఎందరోమహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా గురజాడ అప్పారావు సంస్మరణ సభ మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ నాగమారుతిశర్మ మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన సాహితీకారుల్లో గురజాడ అప్పారావు ఒకరు అని అన్నారు. ఆయన రచించిన కన్యాశుల్కం నాటకం చరిత్ర ఉన్నంతవరకు చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. తెలుగు సాహిత్యంలో వాడుకభాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడు గురజాడఅప్పారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త డాక్టర్ శైలజామిత్ర, గానసభ సంయుక్త కార్యదర్శి తాళ్ళపల్లి చక్రపాణి, గానసభ కమిటీ సభ్యురాలు శ్రీలత వర్మ తదితరులు పాల్గొన్నారు.

### దేశం ఆర్థికంగా ఎదిగినప్పటికి మానవ సమాజం అభివృద్ధి చెందలేదు

**సైఫాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** మనదేశం సూపర్ ఆర్థికంగా వ్యవస్థగా రూపొందినప్పటికి దీనికి మానవ సమాజం అభివృద్ధి చెందలేదని ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్ చెప్పారు. ఆర్థిక సంక్షోభం వల్ల ఉద్యోగుల్లో, నిరుద్యోగుల్లో అసంతృప్తి ఉందని, దీని ప్రభావం అంతిమంగా స్త్రీలపైన పడిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. చైతన్య మహిళా సంఘం 29వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో అధికమవుతున్న దోపిడీ-ఆర్థిక సంక్షోభం-అణిచివేతపై జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. మహిళలపై హింస పెరుగుతున్నదని, ఇందుకు ప్రదానంగా పెరిగిన ఆర్థిక అవసరాలు, స్త్రీలు వివిధ రంగాల్లో పనిచేయడానికి నెట్టబడుతుంటే, మరొక వైపు పురుషులు పితృస్వామ్యభావజాలం నుంచి బయట పడటం అనేది చాలా కష్టంగా ఉందన్నారు. ఈ దశలో మహిళా సంఘాలు స్త్రీలలోనే కాదు పురుషులను కూడా చైతన్యం చేయవలసిన అవసరం ఉందన్నారు. పిఓడబ్ల్యూ అధ్యక్షురాలు అనసూయ మాట్లాడుతూ సామాజిక ఉద్యమాల్లో భాగంగా స్త్రీల ఉద్యమాలు ఉంటాయన్నారు. ఈ సభలో పిఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య, చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ జ్యోతి, కో-కన్వీనర్ రాధ తదితరులు పాల్గొన్నారు.


మంత్రికి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

## హుస్నాబాద్‌లో ఎస్సీ కళాశాల
## వసతి గృహం మంజూరు చేయాలని మంత్రికి వినతి

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలో ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహాన్ని మంజూరు చేయాలని కోరుతూ రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఏఐ ఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తితో కలసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, హుస్నాబాద్‌లో ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు 300 మంది ఉన్నారని, వీరంతా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి చదువుకుంటున్నారని చెప్పారు. స్థానికంగా ఉండి చదువుకోవాలని ఉన్నా వసతి గృహం లేకపోవడంతో రోజూ వ్యయప్రయాసాలకు గురికావాల్సి వస్తోందని వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని గతంలో పలుమార్లు మాజీ శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. విద్యార్థి నాయకుడిగా పని చేసిన మంత్రిగా ఈ విషయంలో చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన చక్రధర్‌గౌడ్


టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న చక్రధర్‌గౌడ్

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫస్ట్ ఫార్మర్ ఫౌండేషన్ చైర్మన్ గాదగోని చక్రధర్‌గౌడ్ మంగళవారం హైదారాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చక్రధర్‌గౌడ్ మాట్లాడుతూ మహేష్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. మహేష్ కుమార్ నాయకత్వంలో పార్టీ పటిష్టత కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికే శివకుమార్‌ను కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కారించారు.

## విప్లవంలా 'స్వచ్ఛతా హి సేవా' నిర్వహించాలి
### మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి


విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న మునిస్పల్ చైర్‌పర్సన్,చైర్మన్

**చేర్యాల, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని విప్లవంలా నిర్వహించాలని చేర్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని గరల్స్ హైస్కూల్‌లో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞచేయించి, స్వచ్ఛతాహి సేవాపై అవగాహన కల్పించారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, తడి, పొడి చెత్త వేరుచేసి ఇవ్వడంపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎస్ నాగేందర్,మేనేజర్ జె.ప్రభాకర్,సీనియర్ అసిస్టెంట్ డి.కృష్ణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాచగిరి క్షేత్రంలో హుండీ లెక్కింపు


ఆలయంలో హుండీ లెక్కిస్తున్న భక్తులు

**వర్గల్, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మాస్వామి క్షేత్రంలో మంగళవారం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.అన్నపూర్ణ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. గత 75 రోజులకు సంబంధించిన హుండీని లెక్కించగా రూ.11 లక్షల 83,932 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా సహాయ కమిషనర్ చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది సుధాకర్, పాండు, నరేందర్, నర్సింలు, బ్రమరాంభిక సేవాసమితి సభ్యులతో పాటు గౌరారం అవుట్‌పోస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీవోను నిలిపి వేసి ప్రాథమిక పాఠశాలలను కాపాడాలి


నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఇటీవల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల క్రమబద్దీకరణకు విడుదల చేసిన జీవోనంబరు 25ను వ్యతిరేకిస్తూ సిద్దిపేటలోని హైస్కూల్‌లో జరుగుతున్న సైన్స్ శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులు మంగళవారం భోజన విరమ సమయంలో నిరసన వ్యక్తం చేశారు.వెంటనే జీవోను రద్దు చేయాలని ప్రాథమిక పాఠశాలల పటిష్టతకావాలంటే విద్యార్థుల, ఉపాధ్యా యుల నిష్పత్తి ప్రకారం కాకుండా తరగతికి ఒక ఉపాధ్యాయుతో పాటు హెచ్‌ఎంను నియమించాలన్నారు. జీవోను నిలిపివేసి ప్రాథమిక పాఠశాలలను కాపాడాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌జిటిఎఫ్ రాష్ట్ర నాయకులు పానుగంటి నర్సింహ్మాచారి, పిఆర్‌టియు నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, తపస్ నాయకులు భాస్కర్, సత్యకృష్ణ, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో పిచ్చి మొక్కల తొలగింపు

**కొండపాక, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** ఎన్ఎస్ఎస్ అవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వచ్ఛతకా సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొండపాక జూనియర్ కళాశాలలో విద్యార్థులు లైబ్రరీని శుభ్రం చేశారు, పిచ్చి మొక్కలను తొలగించి శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 19 కొరకు వాలీబాల్ ప్రాక్టీస్ మ్యాచ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, శశిదర్‌రెడ్డి, రాములు, శ్రీలీల, పద్మ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ స్టేడియానికి ఇందిరాగాంధీ పేరు పెడితో
## బిజెవైఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతాం

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్23 ప్రభాతవార్త:** మెదక్ స్టేడియానికి అనధికారికంగా నామకరణం చేయడం గురించి బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం అదనపు కలెక్టర్, జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ ఓపెన్ స్టేడియం ఎస్ఈఐ(స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో ఉన్నప్పటికీ అన్ని కార్యక్రమాలు, అలాగే గతంలో సింథటిక్ ట్రాక్ ఓపెనింగ్ సమయంలో శిలా ఫలకాలపై ఇందిరాగాంధీ స్టేడియం అని చెక్కించారని, ఈ విషయంలో పీఆర్ డిపార్ట్‌మెంట్ వారిని సమాచారం తెలుసుకోగా వారు డీవైఎస్‌వో ఆదేశాలమేరకే చేయించామన్నారని తెలిపారన్నారు. దానికి సంబంధించి 2022లో సమాచార హక్కు చట్టం ప్రకారం అధికారికంగా ఎప్పుడు నామకరణం చేశారు, ఎవరు చేశారని అధికారికంగా వివరాలు అడిగామని, సమాచారహక్కు చట్టం ప్రకారం మీరు ఇచ్చిన సమాచారం, మీ దగ్గరలో ఎలాంటి ఆధారాలు లేవని, 2016 ముందు మెదక్ జిల్లాకు సంబంధించినవి సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఉంటాయని, అక్కడ నుంచి తెప్పించి ఇస్తా అన్నారని, ఆ తదుపరి అక్కడా మెదక్ స్టేడియంకు ఇందిరాగాంధీ అని నామకరణం చేసినటువంటి ఎలాంటి ఆధారాలు లేవు అని తెలియజేశారు. 2018లో అప్పటి ఉమ్మడి జిల్లా మంత్రి హరీష్‌రావు వారి స్వార్థ ప్రయోజనం కోసం కాంగ్రెస్ పార్టీతో ఉన్న చీకటి ఒప్పందంతోనే సింథటిక్ ట్రాక్ శంకుస్థాపన ప్రారంభోత్సవం సమయంలో అధికారులను తప్పుదోవ పట్టించి శిలా ఫలకాలపై చెక్కించాడన్నారు. మెదక్ స్టేడియం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధీనంలో ఉండగా మెదక్ జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారులే అతి ఉత్సాహంగా పదే పదే అన్ని కార్యక్రమాల్లో ఒక రాజకీయ పార్టీ కార్యకర్తలుగా ఇందిరాగాంధీ అని నామకరణం చేస్తున్నారని అన్నారు. మీ సొంతంగా ఒక రాజకీయ పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తే న్యాయం పోరాటం చేస్తా మని బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అధి కారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్ స్టేడియం కు కరణం స్టేడియం/ఎన్టీఆర్ స్టేడియం/మేజర్ ధ్యాన్ చందర్ స్టేడియంలలో ఒక పేరు పరిశీలన చేసి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు నామకరణం చేయాలన్నారు. మెదక్ స్టేడియం పేరు అధికారికంగా వచ్చేవరకు ఏ పార్టీ నాయకుల పేరు పెట్టకూడదని తెలుపడం జరిగింది. మరలా ఇందిరాగాంధీ పేరు పెడితే బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమంచేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్, కరణం కుటుంబ సభ్యులు కరణం పర్నిత, కరణం సోమశేఖర్, ఎంఎల్ఎన్.రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, రాములు, కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు బండ వీణ, రాములు, దుర్గాప్రసాద్, శ్రీను, కలల్కి నాగరాజు, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ సాయి, టౌన్ అధ్యక్షులు బబ్లు, సన్నీ, ఆముదం సాయిరాం, బీజేవైఎం, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు సన్మానం

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ గాంధీ భవన్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిస్థితులపై ఆరా తీసినట్లు గోపికృష్ణ తెలిపారు.

## మెడికల్ కాలేజీల్లో పొగాకు నిలుపుదల కేంద్రాలు ప్రారంభం

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** కేంద్ర మంత్రిత్వ శాఖ, నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా మంగళవారం దేశ వ్యాప్తంగా అన్ని మెడికల్ కాలేజీల్లో పొగాకు నిలుపుదల కేంద్రాలను ప్రారంభించడంతో అందులో భాగంగా మండల పరిధిలోని మిట్టపల్లి సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మిట్టపల్లిలో పొగాకు నిలుపుదల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ సమాజంలో పొగాకు ఇతర మత్తు పదార్థాల వ్యసనం ఉన్న వారికి చికిత్స ద్వారా అలవాటుని మాన్పించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. కేంద్రంలో ప్రతి రోజు చికిత్స అందించడం జరుగుతుందన్నారు. పేషంట్లు 5 పర్యాయాలు హాస్పిటల్‌కు రావాల్సి ఉంటుందన్నారు. కౌన్సిలింగ్ పద్ధతుల ద్వారా పేషెంట్‌కు చికిత్స అందించి ధూమపానం నుంచి దూరం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలేజీ డిఎన్ డా॥రఫీ, మెడికల్ డైరెక్టర్ డా॥రామప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శివరామచారి, హెచ్ఓడి డా॥కరుణాకర్, సైకియాట్రీ ప్రొ॥ డా॥హరీష్, డా॥దేవిక, పిఆర్ఓ పర్శరాములు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి

**వర్గల్, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త):** పేద విద్యార్థుల అభ్యున్నతికి తనవంతు సహకారం ఉంటుందని ఎంఎస్ ఫౌండేషన్ చైర్మన్ మహేష్‌బాబు పేర్కొన్నారు. మండలపరిధిలోని గుంటిపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలోని 80 మంది విద్యార్థులకు మంగళవారం ప్లేట్లు, స్టడీమెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి, ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, రాజు, శారద, కాంగ్రెస్ నాయకుడు కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

## రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలి

**కొండపాక, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు శిక్షణలో తెలుసుకున్న విషయాలను రైతులకు ఉపయోగపడేలా చూడాలని జిల్లా వ్యవసాయ అధికారి రాధిక అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో గత రెండు రోజులుగా జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు నిర్వహించిన శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి మంగళవారం అమె హజరై మాట్లాడారు. నేల, నీటి సంరక్షణ, వాటర్ షెడ్‌ల వల్ల కలిగే లాభాలు, సూక్ష్మ నీటి పారుదల పద్ధతులు, డ్రిప్ ఇరిగేషన్, తుంపర నీటి వాడకం, మైక్రో స్ప్రింక్లర్, మీని స్ప్రింక్లర్స్, రెయిన్ గన్, వివిధ రకాలైన ఎరువులు డ్రిప్ ద్వారా అందించు విధానం, వరిలో శ్రీ పద్ధతి, మొదలగు వాటిపై రైతులకు వివరించాలన్నారు. శిక్షణ పొందిన వ్యవసాయ అధికారులు రైతులకు వివరంగా విషయాలను తెలియజేయాలని సూచించారు, శిక్షణ కార్యక్రమం వాలంతరి సంస్థ తరపున నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వాలంతరి సంస్థ అధికారిణి సనీత, అన్నపూర్ణ, డివిజన్ అధికారి బాబు నాయక్, ఎంఈఓ గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** అభివృద్ధికి ఆర్థిక అక్షరాస్యతతో జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకోవచ్చని ఎస్‌బీఐ సీఎఫ్ఎల్ అధికారులు నాగేందర్, సుధాకర్ అన్నారు. మంగళవారం చిన్నశంకరంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆర్బీఐ విధి విధానాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వరంగ సంస్థ ఎస్‌బీఐ ఖాతాదారులకు, విద్యార్థులకు అందిస్తున్న సేవలను వారికి వివరించారు. విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఉపకార వేతనాలకు ఖాతాలను తెరచి బ్యాంకు అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శశిదర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తిసుకెళ్తానని, డీలర్లకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని పటాన్‌చెరు ఎమ్మెల్యే, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన రేషన్ డీలర్ల సంఘానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా తనను ఎన్నుకోవడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. ప్రకృతి విపత్తుల సంభవించిన, కరోనాలాంటి మహమ్మారి మూలంగా లక్షలాది మంది చనిపోయిన సమయంలోని ప్రాణాలకు తెగించి ప్రజలకు నిత్యావసర సరుకులను అందించడంలో రేషన్ డీలర్ల పాత్ర శ్లాగనీయమన్నారు. దశాబ్ద కాలంగా రేషన్ డీలర్లు వివిధ సమస్యలను ఎదుర్కోంటున్నారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రేషన్ డీలర్లకు ఇచ్చిన ప్రధాన హామిలు అమలుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు కృష్ణమూర్తి, జాతీయ ప్రధాన కార్యదర్శి విశ్వంభర్, వివిధ జిల్లాల నుండి సుమారు పదివేల మంది రేషన్ డిలర్లు హజరయ్యారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి రవీందర్‌రెడ్డి

## చదువుతోనే విద్యార్థులకు చక్కని భవిష్యత్తు
### -సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి రవీందర్‌రెడ్డి

**గజ్వేల్, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త):** రాష్ట్రంలోని కళాశాలలకు తలమానికంగా ఉన్న ఎడ్యుకేషన్ హబ్‌లో అడ్మిషన్లు మరియు ఉత్తీర్ణత శాతం పెరిగేలా కృషి చేయాలని సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లో గల ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడులు, బలహీన వర్గాల పిల్లలు ప్రభుత్వ కళాశాలల్లో చేరేవిధంగా మరియు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేవిధంగా కృషి చేయాలని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో చదివినట్లయితే ఇంజనీరింగ్ వంటి కోర్సులకు పూర్తిస్థాయిలో ఫీజు రీయంబర్స్‌మెంట్ ఉంటుందని, ఉచితంగా విద్యను అభ్యసించవచ్చన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్, అధ్యాపకులు వెంకటరమణ, ప్రకాష్, రాజిరెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ చాలా కీలకం : సిఐ

**గజ్వేల్, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త):** విద్యార్థి దశ నుంచే చదువులో రాణిస్తే భవిష్యత్తు బాగుంటుందని గజ్వేల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సైదా పేర్కొన్నారు. మంగళవారం మహిళ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ సైదా మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్‌ను, మాటలను నమ్మవద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్తు అంత మంచిగా ఉంటుందన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రతమే మా ముఖ్య బాధ్యత అన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు సేవించవద్దని, చెడు అలవాట్లకు బానిస కాకుండా ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. మహిళలను, పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసినా, అవహేళన చేసినా కళాశాల ఆవరణలో షీటీమ్ ఫిర్యాదుల బాక్సు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ బాక్సులో ఫిర్యాదులు ఏమైనా ఉంటే వేయాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కమల, సిద్దిపేట భరోసా సెంటర్ సిబ్బంది, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు, ఏఎస్ఐ శ్యామల, లావణ్య, కానిస్టేబుల్ రాంచంద్రారెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

## పేదలకు వరం సిఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**కొండపాక, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి అన్నారు. మంగళవారం కొండపాక మండలానికి చెందిన 5 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్పోరేట్ అసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకున్న పేదలను సిఎంఆర్ఎఫ్ ద్వారా అదుకుంటుందన్నారు. దుద్దెడ గ్రామానికి చెందిన కాట కిష్టయ్యకు రూ 23 వేలు, పెద్ది రాజమణికి రూ॥ 5 వేలు, జప్తినాచారం గ్రామానికి చెందిన ముత్యాల లింగవ్వకు రూ॥ 8 వేలు, చింతల రాములుకు రూ॥ 7 వేల, ముత్యాల కనకయ్యకు రూ॥ 60 వేల విలువ గల చెక్కులను అందించారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, నర్సింలు, పెద్ది మల్లేశం, ముత్యాల రాజు, గాదగోని రాకేష్ పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథంతో స్వచ్ఛ భారత్ చేపట్టండి

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని జాతీయ సేవాపథకం వలంటీర్లు శాస్త్రీయ దృక్పథంతో చేపట్టి, నిబద్ధతతో చురుకుగా పాల్గోనాలని ఐదు నంది అవార్డుల గ్రహీత, ప్రముఖ డబ్బింగ్ కళాకారుడు ఆర్‌సీఎం రాజు పిలుపునిచ్చారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరబాద్‌లోని జాతీయ సేవా పథకం మంగళవారం నిర్వహించిన ఎన్ఎస్ ఎస్ దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను లాంఛనంగా ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ కళాశాల రోజులు ఎన్ఎస్ఎస్,ఎన్‌సీసీలో తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. వాలంటీర్లను సమాజంలో ప్రత్యేకమైన వ్యక్తులుగా ఎన్ఎస్ఎస్ నిలబెడుందని చెబుతూ, సమాజ సేవ ప్రాముఖ్యతను వివరించారు. తాను డబ్బింగ్ చెప్పిన కల్కి,తంగళాన్ వంటి పలు సినిమాలలోని డైలాగ్‌లను చెప్పి విద్యార్థులను ఉత్సాహపర్చారు. పునర్వినియోగించదగ్గ వస్తువులను ఎంచుకోవడం ద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. శుభ్రత నాగరికతకు చిహ్నమంటూ దానిని మనమంతా పాటిద్దామనే ప్రతిన భూనాలని రాజు ఉద్బోదించారు. ఎన్ఎస్ఎస్ గీతాలాపనతో ఆరంభమైన కార్యక్రమం, కార్యక్రమ సమన్వయ కర్త భార్గవి వందన సమర్పణతో పాటు పలు సాంస్కృతిక ప్రదర్శనతో ముగిసింది. ఈ కార్యక్రమంలో గీతం ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త డాక్టర్ పీవి నాగెంద్ర కుమార్, అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీఎస్‌రావు, గీతం డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ తదితరులు పాల్గోన్నారు.

## పరిసరాల పరిశుబ్రత ముఖ్యం

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గజగట్లపల్లి ప్రాథమికపాఠశాల ప్రధానోపధ్యాయులు గాలయ్య తెలిపారు. మంగళవారం పాఠశాలలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన, పాటల పోటీలను నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సంతోష్, పారిశుద్ధ కార్మికులచేత పాఠశాల ఆవరణను శుభ్రం చేయించి పిచ్చి మొక్కలను తొలగించారు. ఆవరణలో మరిన్ని మొక్కలను నాటుతామని ఆయన తెలిపారు.

## హైడ్రాను గ్రామాల్లోనూ అమలు చేయాలి
### ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్

**గజ్వేల్, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైడ్రా ప్రయోగంతో జంట నగరాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్‌లో మాట్లాడుతూ మంచిని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ది కోసం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. చిన్నపాటి వర్షానికి జంట నగరాలు జలమయం అవుతుండగా, పదేళ్లు పాలించిన కెసిఆర్ ఏమి చేశారన్నారు. గతంలో మున్సిపల్ మంత్రిగా ఉన్న కెటిఆర్ అక్రమ కబ్జాలకు నోటీసులు ఇచ్చి డబ్బులు దండుకున్నారని, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కబ్జాలు, అక్రమార్కుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారన్నారు. వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను కొల్లగొట్టిన బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆత్మ రక్షణలో పడి ప్రజలను రెచ్చగొడుతూ తప్పుదారి పట్టిస్తున్నట్లు తెలిపారు. వైద్యం, సాగునీరు తదితర అంశాలపై మాజీ మంత్రి హరీష్‌రావు, కెటిఆర్‌లు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. తామేదో రాష్ట్రాన్ని ఉద్దరించినట్లు బిల్డప్ ఇవ్వడం తగదని నిలదీశారు. రాష్ట్ర ప్రజలను, రాష్ట్రాన్ని దిక్కులేని వారిగా చేయగా, ప్రజలు వారి అక్రమాలు, అవినీతిని గ్రహించి గద్దె దించారని ఎద్దేవ చేశారు. ప్రకృతి వైపరీత్యాలతో జరిగిన నష్టాలను సైతం కాంగ్రెస్ ఖాతాలో వేస్తున్నట్లు విమర్శించారు. ఏదిఏమైనప్పటికీ ప్రభుత్వ భూములు, సహజ వనరుల సంరక్షణకు హైడ్రాను గ్రామాలకు విస్తరించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీకి అధికార కాంక్ష తప్ప మరొకటి లేదని, వారి హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై దర్యాప్తు వేగవంతం చేసినందునే అసత్య ఆరోపణలు చేస్తూ కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని, ప్రజలు మాత్రం వాటి మాటలను విశ్వసించడంలేదని వివరించారు.


వర్గల్‌లో ఆందోళన చేస్తున్న రైతులు

## రెండవ రోజు కొనసాగిన భూనిర్వాసితుల ఆందోళన

**వర్గల్, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో టిజిఐఐసి నిర్మాణాలు చేపడుతున్న కంపెనీల వద్ద భూనిర్వాసితులు రెండవ రోజు ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు కంపెనీల నిర్మాణాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల నిర్మాణానికి వర్గల్‌లో సుమారు 900 ఎకరాల భూమిని గత ప్రభుత్వం రైతుల నుండి తీసుకుందని, భూనిర్వాసితులకు ఎకరానికి రూ.10 లక్షల పరిహారం అందించి, ప్రతి రైతుకు నివాస స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. ఇప్పటి వరకు కొంతమంది రైతులకు మాత్రమే నివాస స్థలాల సర్టిఫికెట్లు జారీ చేశారని, లేఅవుట్‌ను పూర్తిస్థాయిలో నిర్మాణాలు చేపట్టకుండా పనులను నిలిపివేశారని, కొంతమంది రైతులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో ఇవ్వలేదన్నారు. భూనిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారంతో పాటు లేఅవుట్ పనులు పూర్తిచేసి రైతులకు కబ్జాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు సకాలంలో స్పందించి సమగ్ర సర్వేలు నిర్వహించి భూనిర్వాసితులను ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో కంపెనీల నిర్మాణాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు గోవర్ధన్‌రెడ్డి, నర్సారెడ్డి, పసుల రమేష్, యాదగిరి, నందు, అంజయ్య, శివయ్య, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి
### ఐసిటిసి కౌన్సిలర్ తిరుపతి

**హుస్నాబాద్ టౌన్, సెప్టెంబరు 24,ప్రభాతవార్త :** ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసిటిసి కౌన్సిలర్ తిరుపతి అన్నారు. మంగళవారం మండలంలోని మీర్జాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సదాకృష్ణ(ఎండి) ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో అనుమానితులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఎయిడ్స్‌రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఎయిడ్స్ వచ్చిన వారిని సమాజంలో చులకనగా చూడవద్దని వివరించారు. ఎయిడ్స్ నిర్ధారణ అయిన వారి వివరాలు తమ వద్ద గోప్యంగా ఉంచుతామన్నారు. ఎయిడ్స్‌కు ప్రస్తుత కాలంలో మంచి మందులు ఉన్నాయని మందులు వాడడంవల్ల జీవిత కాలం పెంచుతోందన్నారు.

## విద్యార్థులు సేవాభావాన్ని పెంపొందించుకోవాలి : ప్రిన్సిపాల్

**హుస్నాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** విద్యార్థులు సేవా భావాన్ని పెంపొందిచుకోవాలని ప్రిన్సిపాల్ చెన్నూరి గంగాధర్ అన్నారు. మంగళవారం ఎన్ఎస్ఎస్ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని బాలుర కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి.రణధీర్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ ప్రాముఖ్యతను వివరించి మానవహారం ఏర్పాటు చేశారు.అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం పెంచుకోవాలని అవి క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

**బాలికల జూనియర్ కళాశాలలో...**

పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ చైర్మెన్ కందుల శోభాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రతీ విద్యార్థి చదువుతో పాటు సామాజిక కార్యక్రామాలలో పాల్గొవాలని,ప్రతీ విద్యార్థి సేవా భావాన్ని పెంపొందించుకోవాలన్నారు.ఎన్ఎస్ఎస్ లక్ష్యాలు,వాలంటీర్ల విధులను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృధంతో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు : ఎంపిడిఓ

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త):** గ్రామపంచాయతీల్లో నిత్యం ప్రజల ఆరోగ్యం నిమిత్తం పారిశుద్ధ్య పనులు నిర్వహించే కార్మికులు పనితో పాటు తమ ఆరోగ్యాన్ని పదిలంగా ఉండేలా జాగ్రత్తలు వహించాలని జగదేవ్‌పూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.యాదగిరి అన్నారు. మంగళవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, గ్రామపంచాయతీ సిబ్బందికి తీగుల్, జగదేవ్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ పరీక్షా కేంద్రాలను సందర్శించి పారిశుద్ధ్య కార్మికులకు వారి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం పారిశుద్ధ్య కార్మికుల వల్లే పరిశుభ్రంగా ఉంటున్నాయని, ప్రజల ఆరోగ్య రక్షణలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమన్నారు. అందులో భాగంగానే పంచాయతీ కార్మికులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించడం జరిగిందన్నారు. ప్రతి కార్మికుడు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముగించిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, పని వేళల్లో మాస్కులు ధరించి తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, ప్రశాంత్, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## విజయ డెయిరీ రైతులు ఆందోళన చెందవద్దు

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త):** విజయ డెయిరీ పాడి రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, త్వరలోనే పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులు ప్రభుత్వం చెల్లించనున్నట్లు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు మొగిలి జనార్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విజయ డెయిరీ పాల బిల్లులు పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమేనని, గత ప్రభుత్వ పాలకుల వల్లే జరిగిందని, ఇట్టి విషయాన్ని విజయ డెయిరీ చైర్మన్ అమిత్‌రెడ్డి దృష్టికి తీసుకపోవడం జరిగిందన్నారు. విజయ డెయిరీ సహకార సంఘాల సమస్యలు పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపు విషయాలు ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లిందని, అట్టి విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి రూ.50 కోట్లను మంజూరు చేశారని, త్వరలోనే పెండింగ్‌లో ఉన్న పాడి రైతుల పాల బిల్లులు రైతుల ఖాతాల్లోకి పంపించడం జరుగుతుందని, పెండింగ్‌లో ఉన్న మిగతా బిల్లులు కూడా ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామాల్లోని పాడి రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, విడతల వారీగా రైతులకు బిల్లులు అందుతాయని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజయ డెయిరీపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పాడి రైతులు ఆర్థికాభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కొమురవెల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కిష్టంపేట గ్రామానికి చెందిన మురళి ప్రమాదవశాత్తు మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య బాధిత కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ రూ.10 వేల ఆర్థిక సహాయం అందించగా మంగళవారం సాంస్కృతిక సారధి కవి గాయకుడు పిన్నింటి రత్నం ద్వారా అందజేశారు. కార్యక్రమంలో కళాకారులు పిన్నింటి దాసు, గడ్డం పర్శరాములు, రాయల ప్రభాకర్,పిన్నింటి కుమార్, పిల్లుట్ల సాయిలు, గడ్డం కర్ణాకర్,అబ్బసాయిలు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి హుండీ ఆదాయం రూ.2,04,888

**బెజ్జంకి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ హుండీ లెక్కింపులో భాగంగా 151 రోజుల అనంతరం కార్యనిర్వహణ అధికారి రవికుమార్, గ్రామ కార్యదర్శి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సేవా సమితి, అర్చక,సిబ్బంది ఇతర దేవాలయాల సిబ్బంది సమక్షంలో మంగళవారం హుండీ లెక్కించారు. 152 రోజులకు హుండీ ఆదాయం రూ.2,04,888 వచ్చింది. నగదును యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా బెజ్జంకిలో జమ చేసినట్లు రవికుమార్ తెలిపారు.


హుండీ లెక్కిస్తున్న దృశ్యం



హరీష్‌రావును కలిసిన మాజీ జడ్పీటిసి సభ్యులు

## మాజీ మంత్రిని కలిసిన మెడికో విద్యార్థి

### -ఫీజు చెల్లింపునకు హరీష్‌రావు హామీ

**నారాయణఖేడ్ టౌన్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** మండల పరిధి లోని పల్లుతండాకు చెందిన రాథోడ్ రాంపాల్ మెడికల్ కాలేజిలో విద్యను అందుకునేందుకు అవసరమైన ఫీజును చెల్లించేందుకు మాజీమంత్రి హరీష్ రావు హామీ ఇచ్చినట్లు మాజీ జడ్పీటిసి సభ్యులు, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ సభ్యులు రాథోడ్ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని హరీష్‌రావు నివాసానికి విద్యార్థి రాథోడ్ రాంపాల్‌తో కలిసి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. రెండు సంవత్సరాలుగా రాథోడ్ రాంపాల్ విద్యను ఆర్జించేందుకు మాజీ మంత్రి హరీష్‌రావు 2లక్షల 50వేలరూపాయల ఆర్థికసహాయం చేసినట్లు రవీందర్ నాయక్ తెలిపారు. మూడవ సంవత్సరంలో ఫీజు చెల్లించాల్సి ఉందని, ఆర్థిక సహాయం చేయాలని హరీష్‌రావును కలుసుకుని వినతి చేయగా సానుకూలంగా స్పందించినట్లు రవీందర్‌నాయక్ పేర్కొన్నారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రాజు నాయక్ తదితరులు ఉన్నారు.

## కోర్పోల్‌లో పోషన్ అభియాన్



కోర్పోల్‌లో పోషన్ అభియాన్ కార్యక్రమం దృశ్యం

**చౌటకూరు, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోర్పోల్ గ్రామంలో మంగళవారం పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషక విలువలుగల ఆహారం తీసుకుంటే కలిగే ప్రయోజనాలపై వివరించారు. కార్యక్రమంలో డిడబ్ల్యుఒ జిల్లా అధికారి లలితకుమారి, సిడిపిఒ ప్రయాంక, జిల్లా పోషన్ అభియాన్ కో-ఆర్డినేటర్ సౌమ్య, కోర్పోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడివప్ప, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, ఎంపిడిఓ ఆనంద మేరి, పిహెచ్ఎన్ రాములమ్మ, ఎఎన్ఎంలు, సిహెచ్ఓలు, ఎంఎల్‌హెచ్‌పి, ఆశ వర్కర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## చాకరిమెట్ల ఆలయ హుండీ లెక్కింపు



ఆలయంలో హుండీ డబ్బులు లెక్కిస్తున్న సిబ్బంది

**శివ్వంపేట, సెప్టెంబర్ 24(ప్రభాతవార్త) :** మండలంలోని చిన్నగొట్టిము క్కల గ్రామ శివారులోగల చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి ఆలయం లో 5 నెలల 24 రోజుల హుండీ ఆదాయం లెక్కించగా 6,77,762 రూపాయలు వచ్చినట్లు ఈఓ సార శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ అంజనేయశర్మ, సిబ్బంది రామకృష్ణ, శ్రీనివాస్, డాక్టర్ మహేష్, భ్రమరాంబ సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కంపెనీ నుంచి వ్యర్థాలు విడుదల.. చర్యలు తీసుకోవాలి



కంపెనీ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

**శివ్వంపేట, సెప్టెంబర్ 24(ప్రభాతవార్త):** కంపెనీ నుంచివచ్చే కాలుష్యపు వ్యర్థాలపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని నవాపేట గ్రామ శివరులోగల వాసుదేవ్ కంపెనీ ముందు రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కంపెనీ నుండి వచ్చే కాలుష్యపు జలాలతో పంటలకు నష్టం జరుగుతుం దని కంపెనీ నుంచి వచ్చే వాయు కాలుష్యం వల్ల దుర్వాసన వస్తుందని పొలాలలో పనిచేసుకోలేపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం కంపెనీ పేరు బోర్డు పెట్టకుండా కెమికల్ కంపెనీ నడిపిస్తు న్నారని ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి కంపెనీపై చర్యలు తీసు కోవాలని రైతులు కోరారు. కార్యక్రమంలో రైతులు దయాకర్‌రెడ్డి, వీరారెడ్డి, ఇప్ప సత్తిరెడ్డి, ఊట్ల సత్తిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కృష్ణరెడ్డి పాల్గొన్నారు.

## ఝరాసంగంలో దంచి కొట్టిన వాన

**ఝరాసంగం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం మధ్యా హ్నం భారీ వర్షం కురిసింది. ఏకదాటిగా కురుస్తున్న వర్షాలతో అన్నదాతల పరిస్థితి ఆగమైపో తోంది. చేతికి అందివచ్చిన పెసర, మెనుము, సోయాబీన్ పంటలు నీటి పాలుకాగా పత్తి పంట వర్షానికి పాడైపోతున్నాయని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని మండల రైతులు వినతి చేస్తున్నారు.

## పాపన్నపేటలో స్వచ్ఛతా హీ సేవ

**పాపన్నపేట, సెప్టెంబరు 24,ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాటల పోటీలు, నృత్య పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ చిన్న ప్రాయం నుంచే పరిసరాలు, వ్యక్తిగత పరి శుభ్రతపై అవగాహన ఉంటే భవిష్యత్తులో అనారోగ్యాలకు గురయ్యే ఆస్కా రం ఉండదన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, ఎంపిఓ పరమేష్, గ్రామ కార్యదర్శి నయీమ్ ఉపాధ్యాయులు నాగరాజు అంజా గౌడ్, యాదయ్య, మండల పరిషత్ సిబ్బంది వెంకట్, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న ఎంపిడిఓ

# డంపింగ్ యార్డుకు అనుమతులు ఇచ్చింది బిఆర్ఎస్ పాలకులే

### మంత్రిహామీ మేరకు అనుమతుల నిలుపుదల కాంగ్రెస్ నాయకులు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**గుమ్మడిదల, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకుల ఆదేశాల మేరకు గుమ్మడిదల మండలం నల్లవల్లి పంచాయతీ ప్యారానగర్ పరిసర ప్రాంతంలో డంపింగ్ యార్డు ఏర్పాటుకు అనుమతులు జారీచేసింది మరిచి ఇప్పుడు డంపింగ్ యార్డు ఏర్పాటు చేయొద్దంటూ గత ప్రభుత్వంలో పనిచేసిన పలువురు ప్రజాప్రతి నిధులు పార్టీలుమారి ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహకు వినతిపత్రం ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నాయకులు మంగళవారం మండల కేంద్రంలో విలే కరుల సమావేశం ఏర్పాటు చేసి తప్పును కప్పిపుచ్చ డానికి కొత్తగా ఆడుతున్న నాటకం మొదలు పెట్టా రని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో పనిచేసిన వ్యక్తులతో కలిసి పలువురు బిఆర్ఎస్ నాయకులు డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడానికి అభ్యంతరం తెలపకుండా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి అను మతులు ఇవ్వొద్దంటూ పలువురు నాయకులు కలిసి వినతిపత్రం ఇవ్వడంపై ప్రజాక్షేత్రంలో ప్రజలు పాతరేసే సమయం అసన్నమవుతుందని ఉనికిని కోల్పోకుండా ఉండడానికే డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయొద్దంటూ జిల్లా మంత్రి దామోదర రాజ నర్సింహ, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎంపీ రఘునందన్‌రావులకు వినతిపత్రాలు ఇవ్వడం హాస్యాస్పదని విమర్శించారు. జిన్నారం బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలోనే మండలంలోని ప్యారానగర్ అటవీ ప్రాంతంలో డంపింగ్ యార్డు ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ చేయకపోయి నప్పటికీ గత పాలకులు తప్పుడు నివేదికలు సృష్టిం చుకున్న పత్రాలపై మండల మాజీ ప్రజాప్రతి నిధులు, మాజీ సర్పంచులు సంతకాలుచేసి తెలియ నట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మండల ప్రాంతమంతా పచ్చటి అటవీ ప్రాంతంతో పాటు వ్యవసాయ ఆధారిత ప్రాంతంకావడం, అటవీ ప్రాం తం కలుషితంతోపాటు దిగువనున్న చెరువులు, కుంటలు, వ్యవసాయ పంట పొలాలు పూర్తిగా కలుషితమవుతుందని తెలుసుకోలేకపోయారని విమ ర్శించారు. అటవీ ప్రాంతంలో ఉన్నటువంటి వన్య ప్రాణుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంటుందని తెలుసుకోకుండా అటవీ శాఖ అధికారులు అనుమ తులు ఇవ్వడం ఒంటెత్తు పోకడ శోచనీయమని హెచ్చరించారు. టీపీసీసీ సభ్యులు కొత్తపల్లి శ్రీని వాస్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డంపు యార్డు ఏర్పాటుకు అనుమతులు ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహకు ఎట్టి పరిస్థితుల్లో మా ప్రాంతంలో డంపింగ్ యార్డు ఏర్పాటుకు వ్యతిరేకిస్తున్న విషయాన్ని మండల నాయకులు అందరం వెళ్లి సూచించామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో అన్నారం ఎయిర్‌ఫోర్స్ అకాడమీ పరిసరాల ప్రాం తంలో డంప్‌యార్డు ఏర్పాటు చేయకుండా తగు చర్యలు తీసుకుంటామని హామీఇచ్చినట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రక్రియ చేపట్టే వారికి త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణగౌడ్, మాజీ ఎంపీటీసీలు గోవర్ధన్‌గౌడ్, యువ నాయకులు మద్ది ప్రతాప్‌రెడ్డి, ఎం. నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచి మండలి తులసీదాస్, విజయ్ కుమార్, నల్లవల్లి రవి, బ్యాగరి భిక్షపతి, ఇప్ప రాంరెడ్డి, కిష్టాగౌడ్, రాజుగౌడ్, నర్సింగ్, శ్రీనివాస్‌గౌడ్, పల్నాటి వినోద్, రవీందర్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, దేవుని నర్సింలు, మేకల యాదగిరి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బహుమతి అందుకుంటున్న రామాయంపేటకు చెందిన విద్యార్థి

### మూడు జిల్లాల స్థాయి సైన్స్ క్విజ్ పోటీలలో.....

## రామాయంపేట అశోక్ సింఘాల్ శిశుమందిర్ విద్యార్థుల ప్రతిభ

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** మూడు జిల్లాల స్థాయిలో నిర్వహించిన సైన్స్, గణిత క్విజ్ పోటీలలో రామాయంపేట మున్సిపాలిటీలోని అశోక్‌సింఘాల్ శిశుమందిర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పలు బహుమతులు గెలుచుకున్నారు. ఈ మేరకు మంగళవారం నాడు అశోక్ సింఘాల్ శిశుమందిర్ ప్రధానాచార్యులు వల్లకాటి లక్ష్మీనారాయణ వివరాలను ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సరస్వతి విద్యాపీఠం సంగారెడ్డి విభాగ్ ఆధ్వర్యంలో మూడు జిల్లాల స్థాయిలో సదాశివపేటలో ఓ సైన్స్ ఫేర్ నిర్వహించడం జరిగిందన్నారు. మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల నుండి విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీలలో రామాయంపేట శ్రీ అశోక్ సింఘాల్ శిశుమందిర్ నుండి 15 మంది విద్యార్థులు పాల్గొని సైన్స్ క్విజ్‌లో 5వ తరగతి విద్యార్థి చైతన్య, 4వ తరగతి విద్యార్థి భరత్, 3వ తరగతి విద్యార్థి విహాన్‌లు ద్వితీయ బహుమతి సాధించారని తెలిపారు. గణిత క్విజ్‌లో 5వ తరగతి విద్యార్థి భరత్‌వర్ధన్, 4వ తరగతి విద్యార్థి తనుష్, 3వ తరగతి విద్యార్థి శిధర్‌లు ద్వితీయ స్థానంలో నిలిచారని, సైన్స్ ప్రదర్శనలో 5వ తరగతి విద్యార్థి గోపినాథ్ ప్రథమ బహుమతి గెలుపొందారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సమితి, కమిటీ సభ్యులు బహుమతులు గెలు పొందిన విద్యార్థులను, ఆచార్యులను అభినందించారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో మహేష్‌కుమార్‌గౌడ్‌కు సన్మానం

**రామాయంపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను ఉమ్మడి మెదక్ జిల్లా గౌడ సంఘం జనరల్ సెక్రటరీ రాజాగౌడ్ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజాగౌడ్, మోకు దెబ్బ జిల్లా ప్రధాన కార్య దర్శి పటేల్ పోచాగౌడ్ మాట్లాడుతూ గౌడ బిడ్డను టీపీసీసీ అధ్యక్షులుగా నియ మించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న కాలంలో ఏ పార్టీ అయినా బీసీలకు పెద్దపీట వేయాలని బీసీలను గుర్తించిన పార్టీలకు తమ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్, గౌడ సంఘం మండల యూత్ లీడర్ కార్పోల్ రమేష్‌గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటేశ్ రావులకోరి తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ అర్బన్ పార్కులో 'స్వచ్ఛతాహి'

**నర్సాపూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** నర్సాపూర్ సమీపంలోని అటవీ ప్రాంతంలో గల ఆర్బన్ ఫారెస్ట్ పార్కులో మంగళవారం నర్సాపూర్ అటవీశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మెదక్ డిఎఫ్‌వో జోజి, నర్సాపూర్ పభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దామోదర్ ఆధ్వర్యంలో జరగగా ఫారెస్ట్‌సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొని అందరు కలిసి ప్రజా ప్రదేశాల్లో పరిశుభ్రతను పాటించడానికి ప్రోత్సహించారు. అంతేగాక పార్కులోనున్న ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తాచెదారాలను ఏరివేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మెదక్ డిఎఫ్‌వో జోజి, నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దామోదర్ లతో పాటు నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారి అరవింద్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సాయిరామ్, బీట్ ఆఫీసర్ గోపాల్‌రెడ్డి, ఆర్బన్‌పార్కు సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత డెంటల్ క్యాంపు

**శివ్వంపేట, సెప్టెంబర్ 24(ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన శివ్వంపేట జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరా బాద్ గ్రేటర్ బంజరా డాక్టర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత డెంటల్ క్యాంపు నిర్వహించారు. విద్యార్థులకు దంతాల శుభ్రం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిండంలోపాటు విద్యార్థులకు దంత చికిత్స చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ ఆఫ్‌హైదరాబాద్ గ్రేటర్ బంజరా అధ్యక్షులు డాక్టర్ సంతోష్ కుమార్,డెంటల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిపిఓ యాదయ్య

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య

**రామాయంపేట, (నిజాంపేట) సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** మండలం లో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పర్యటించారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని పలు వార్డుల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రతను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థు లకు అందుతున్న మధ్యాహ్నం భోజనాన్ని ఆయన పరిశీలించి అసంతృప్తి వ్యక్తంచేశారు. నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంఈవో నీలకంఠంను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వలంటీర్ల శ్రమదానం

**రామాయంపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మంగళవారం పెద్ద ఎత్తున శ్రమదానం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ డేను పురస్కరించుకొని వాలంటీర్లు కళాశాల చుట్టుపక్కల ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ చైర్మెన్, కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి మాట్లాడుతూ విద్యా ర్థుల చదువుతోపాటు సమాజ సేవలో ముందుండాలని చెప్పారు. ఎన్ఎస్ఎస్ డేను పురస్కరించుకొని కళాశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరి గిందన్నారు. ఎన్ఎస్ఎస్ ఆవశ్యకతను, విద్యార్థులకు వివరించడం జరిగిం దని చెప్పారు. పరిసర ప్రాంతాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచు కోవాలని ఆమె సూచించారు. పచ్చదనం, పరిశుభ్రత పై వాలంటీర్లు గ్రామా లలో ప్రజలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలగౌడ్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## పటేల్‌గూడ సర్వే నెంబర్ 6లోని ఇళ్లను కూల్చొద్దు

### తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ ఎంపీపీ దేవానంద్

**అమీన్‌పూర్, సెప్టెంబర్24 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పటేల్‌గూడ సర్వే నెంబర్ 12 లో హైడ్రా, రెవెన్యూ అధికారులు ఆదివారం అక్రమ లేఅవుట్‌లో నిర్మించిన 26 ఇండ్లను కూల్చివేయడం జరిగింది. ఈ సందర్భంగా 12వ సర్వే నెంబర్‌కి ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 6 లో నివాసం ఉంటున్న కాలనీవాసులకు నోటీసులు ఇవ్వడంతో ఇంటి యాజమానులు, బీఎస్ఆర్ కాలనీ ప్రెసిడెంట్, అమీన్‌పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్‌కి వారి సమస్యను వివరించడం జరిగింది. ఈ సందర్భం గా నోటీసులు అందుకున్న ఇంటి యజమానులు, మాజీ ఎంపీపీ దేవానంద్ మంగళవారం తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహశీల్దార్ రాధను కలిసి సర్వే నెంబర్ 6లోగల నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేయొద్దంటూ వినతి పత్రం అందజేసి అభ్యర్థించడం జరిగింది. దీనికి గాను సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ రెండు రోజుల తరువాత వచ్చి ఇళ్లకు సంబంధించిన పత్రాలను తనిఖీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. దీంతో ఇంటి యజమానులకు కొంత ఊరట లభించింది.



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# బిజెపిలో సభ్యత్వాలు పొందుదాం..దేశం కోసం పాటుపడదాం

### జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీలో సభ్యత్వాలు పొంది దేశ రక్షణకు పాటుపడుతున్న ఆ పార్టీకి మద్దతు పలుకుదామని జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి అన్నారు. మంగళవారం సంగారెడ్డి పట్టణం లోని పాత బస్టాండ్ వద్ద పార్టీ పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, మెదక్ పార్ల మెంట్ ఇంచార్జి బస్వాపూరం లక్ష్మీనరసయ్య ముఖ్య అతిథులుగా హాజరై వాణిజ్య సముదాయాల్లో, పట్టణంలోని ఇంటింటికి వెళ్లి బిజెపి సభ్యత్వాలను అందచేశారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి, బస్వాపూరం లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ రాష్ట్రం లోనే మెదక్ పార్లమెంట్ సభ్యత్వాలను అందచేయ డంతో మెదక్ పార్లమెంట్ సభ్యత్వాల నమోదులో 2వ స్థానంలో ఉందన్నారు. దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రధాన నరేంద్రమోదికి మద్దతు పలికేందుకు బిజెపిలోసభ్యత్వాలు పొందాలన్నారు.



ఇంటింటికి వెళ్లి బిజెపి సభ్యత్వాలు అందచేస్తున్న జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, పోచారం రాములు, వెంకట నరసింహా రెడ్డి, మాణిక్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, కసిని వాసు, మందుల నాగరాజ్, డాక్టర్ రాజు గౌడ్, ద్వారకా రవి, దోమల విజయకుమార్, శివంగుల నాగరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్, మీనాగౌడ్, నాయకుడి రమేష్, రవిశంకర్, ప్రవీణ్‌యాదవ్,మధు, రాము, తేజస్విని , లక్ష్మీసాయిరెడ్డి, లింగం, శ్రీకాంత్‌రెడ్డి, వీరేశం, బిక్షపతి, మల్లేశం, వెంకట్‌రెడ్డి, ప్రశాత్, వేమారెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



ఎర్రకుంట కాలువపై కల్వర్టు నిర్మించాలని సూచిస్తున్న శ్రీధర్‌మహేందర్

## కల్వర్టు నిర్మించి రాకపోకలకు అవకాశం ఇవ్వాలి

### -ఫోరం ఫర్ బెటర్ బాధ్యుల డిమాండ్

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** పట్టణంలోని రాజం పేటలోని ఎర్రకుంట కాలువపై కల్వర్టు నిర్మించి ప్రయాణానికి అవకాశం కల్పించాలని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి బాధ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఫోరం బాధ్యులు మాట్లాడుతూ ఎర్రకుంట చెరువులో వరద నీరు దిగువకు వదలడానికి రాజంపేట నుంచి మల్కాపూర్ చౌరస్తాకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు పైప్‌లైన్ తొలగించిన అధికారులు ఇరిగి పైప్‌లైన్ వేసి కల్వర్టు నిర్మాణం చేయడంతో ఆలస్యం చేస్తుండటంతో స్థానిక రాజంపేట, ఇందిరాకాలనీ నుంచి తోడల్ గైడెం, రామ్‌చెంద్రారెడ్డి నగర్, గీత నగర్, సాయినగర్, మల్కాపూర్ చౌరస్తా వైపు వెళ్లే వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని, రోడ్డు గుంతల మయంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రజలు, వాహన చోద కులు పడుతున్న పాట్లను పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఫోరమ్ ఫర్ బెటల్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేందర్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం

**జహీరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ హరి కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఆపద సమయాల్లో సేవలు అందిస్తున్నారని అన్నారు. మూఢనమ్మకాలను విడనాడి స్వచ్ఛ భారత్‌కు పాటించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సంద ర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఒలంటీర్లు దేశభక్తి గీతాలను ఆలపించి, పెయింటింగ్స్‌లో ప్రతిభచాటిన వలంటీర్లకు బహుమతులు, సర్టి ఫికెట్లు అందచేశారు. వలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం వెంకట్రాంరెడ్డి, జి శ్రీనివాస్‌రెడ్డి కె నందుగౌడ్, బి దత్తు, అధ్యాపకులు బి నర్సింలు, దీపిక, ఎం రమేష్, వలంటీర్లు పాల్గొన్నారు.

## వరి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**చౌటకూరు, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** సంగారెడ్డిలోని ఏరువాక కేంద్రం, రాజేంద్రనగర్‌లోని వరి పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు చౌటకూరు లో వరి పంటలను పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలు, వాతావరణ పరిస్థితుల కారణంలో వరిలో కాండం తొలుచు పురుగు, ఆకుముడత, బ్యాక్టీ రియల్ ఆకుమచ్చ తెగులు పంటను ఆశించినట్లు గుర్తించామని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. వరి చిరుపొట్ట దశలో ఉన్న పొలాలకు కొరాజిక్ 60 మిల్లీ లీటర్లు ఎకరానికి లేదా కెలాడాన్ 400 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేసుకోవాలన్నారు. గింజమచ్చ తెగులు నివారణకు నాటివో 80 గ్రాములు ఎకరానికి మందును పిచికారి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ రామ్‌గోపాల్‌వర్మ, డాక్టర్ కిరణ్, ఏరు వాక కేంద్రం శాస్త్రవేత్తలు కె సరిత, రైతులు జనార్దన్, మధుసూదన్‌గౌడ్, మాణిక్‌రెడ్డి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**పాపన్నపేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తమ్మ యిపల్లి గ్రామానికి బిఆర్ఎస్ కార్యకర్త వడ్ల అశోక్ కుటుంబానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాంటారెడ్డి తిరుపతిరెడ్డి మంగళవారం రూ. 5 వేల ఆర్థిక సహాయం అందచేశారు. వడ్ల అశోక్ తల్లి సంగమ్మ ఇటీవల అనారోగ్యంతో అవస్థలు పడి కానరాని లోకాలకు చేరిపోయినట్లు తెలుసుకున్న తిరుపతిరెడ్డి స్థానిక బిఆర్ఎస్ నాయకులు అనిల్‌రెడ్డి ద్వార అశోక్ కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థికసహాయం అందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కులు సుభాష్‌రెడ్డి, మొగులమ్మ, సాయిలు, మంజుల, శ్రీశైలం ఉన్నారు.

## బిజెపిలో చేరిన ఎంఐజి మహిళలు

**రామచంద్రాపురం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సి పాలిటి పరిధిలోని న్యూ ఎంఐజి కాలనీకి చెందిన మహిళలు మంగళవారం బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మల్లెపల్లి రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. మంగళవారం కాలనీలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెపల్లి రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ భారత దేశం సుభిక్షంగా ఉండేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోది చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు మద్దతు పలకాల్సిన అవసరం ఉందని, అందుకు పార్టీలో సభ్యత్వాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి నాయకకులు నర్సింహారెడ్డి, రాంచంద్రారెడ్డి, లక్ష్మి,రాజిరెడ్డి, జగన్, ప్రసాద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రవిచారిని పరామర్శించిన నీలం మధు

**రామచంద్రాపురం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సి పాలిటీ న్య ఎంఐజి కాలనీకి చెందిన రవవి చారి అనారోగ్యానికి ( బ్రైన్ స్ట్రోక్)తో అవస్థలు పడి ఆసుపత్రిలో చికిత్స అందుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుసుకున్న మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు మంగళవారం పరామర్శించారు. కార్యక్రమంలో తెల్లాపూర్ కాం గ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు చిలకమ్రి ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, మధుసూదన్, పాండు, బిక్షపతి, మధు పంతులు, అశ్విన్, అక్రమ్, అనిల్ పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

**నర్సాపూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలో మిషన్ బగీరథ ద్వార సరఫరా అవుతున్న తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ అధికారు లకు సూచించారు. మంగళవారం నర్సాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో పలు వార్డుల్లో మిషన్ భగీరథ ద్వార మంచినీరు సరఫరా కావడం లేదని ప్రజలు తెలి పారు. ఈమేరకు పట్టణంలో మంచినీటి సమస్యలు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ అధికారులతో ఈ విషయమై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్య క్షులు పంబళ్ల బిక్షపతి, మిషన్ బగీరథ ఏఈ రాజ్‌కుమార్, బిఆర్‌సి ప్రాజెక్ట్ మేనేజర్ జగపతిబాబు, సూపర్ వైజర్ చంద్రమౌళి, మున్సిఫల్ మేనేజర్ మధుసూధన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అశోక్‌గౌడ్

## బైపాస్ వద్ద రోడ్డు ప్రమాదం..ఇద్దరికి తీవ్ర గాయాలు

**రామాయంపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** పట్టణంలోని బైపాస్ వద్ద 44వ జాతీయ రహదారి అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. మంగళవారం తెల్లవారుజామున 4 గంటల సమయం లో మహారాష్ట్ర నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఒక బొలెరో వాహనం అతివేగంగా వచ్చి ముందు వెళ్తున్న కారును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బొలెరో వాహనం ముందు భాగం పూర్తిగా నుజ్జు నుజ్జయింది. బొలెరో వాహనంలో డ్రైవర్ ఇరుక్కుపోగా వెంటనే స్పందించిన 108, ఫైర్ పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని రెండు గంటల పాటు శ్రమించి వాహనంలో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను బయటకు తీశారు. తీవ్ర గాయాలైన డ్రైవర్ క్లీనర్‌లను రామాయంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. కేసు నమోదు చేసుకున్న రామాయంపేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.